శ్రీ సాయిశక్తి ప్రచారసమితి

గీతా భగవతి



శ్రీ రచయిత

పోలగాని రామకృష్ణప్రసాద్

GEETHA BHAGAVATHI

© Peruganti Ramakrishna Prasad

First Edition – June 1979

Title Art – V. PULLESWAR

Price Rs 5–00

Published By

Sri Sruthi Prachara Samithi

Vijayawada–3

Printed at

Sri Royal Printers

Vijayawada 3

Cover Printed By

Sri Ramaruja Printing Works

Vijayawada 3

Distributors –

Navayuga Book Centre

Eluru Road Vijayawada 2

నా గురించి

రామ అనడం అదృష్టమైతే రామ అనడం చాలామంది దృష్టంలో కొట్టుమిట్టాడుతున్న నన్ను శ్రీ రామకృష్ణ శివ యతీంద్రుడైన నా స్వామి సద్గురుడు నా సర్వశ్రేయస్సైన అద్రిరాజు రామ అనిపించుతు అమృతానందరసగుళికల రామనామామృతాన్ని నా నోట పలికిస్తున్నాడు నా చేత వ్రాయిస్తున్నాడు

సద్గురు సాయిబాబా జీవిత చరిత్రలో నన్ను మేల్కొల్పి ఈ గీతా భగవతాది సుకృతుల యశశ్చంద్రికల నన్ను వెలిగిస్తున్నాడు నేను అవి మనిషిగా బ్రతుకున కొండంత అండదండల ధైర్యమొసగి బ్రతికిస్తున్నాడు మహా భేష్ అనిపిస్తున్నాడు

సంస్కృతాంధ్రముల లవలేశమైన పాండిత్య మెరుగని నన్నొక పనిముట్టుగా స్వీకరించి లీలామానుష విగ్రహుడు తనలీలల్ని పలికిస్తున్నాడు భక్తజనుల హృదయ పద్మాల కందిస్తున్నాడు

ఈనాడు నేను మనిషిని నా స్వామిదాసుణ్ణి ఈ సుకృతి నా కొసంగిన జన్మకారకులైన

నా జననీ జనకులకు ఈ కృతి సుకృతిగా అంకిత మొసగుతున్నాను

నా భాగ్య భవిష్యోన్నతికై తపించే హితులకు భక్తజన బాంధవులకు అంజలు లర్పిస్తూ—నన్ను సదా ఆదరించమని ఆశీర్వదించి రక్షించమని ప్రార్థిస్తూ—

నా సాయి రామునికి నా సోదరుడు గురుదేవుడు హనుమత్ స్వామిం సదా కింకరుడనై భక్తవశంవదుడనై వెల్గు సద్గ్రంథముల వంపు కొసంగమని అర్థిస్తూ—

భవదీయ దాసానుదాసుడు

—వోరుగంటి రామకృష్ణప్రసాద్

గీత !

కురు పాండవులకు యుద్ధం అనివార్యమైయింది భగవానుడు శ్రీ కృష్ణుని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి రెండు అమిత బలాలతో ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమందు ఉభయసేనలు యుద్ధ సన్నద్ధం చేస్తున్నాయి

ఆ సమయంలో అందర్నీ ఒకసారి చూడాలనుకున్నాడు అర్జునుడు తెల్లగుర్రాలు పూన్చిన దివ్యరథాన్ని శ్రీ కృష్ణుడు పార్థసారథిగా ఉభయసేనలమధ్య నిలపాడు తనవాళ్ళను ఎరిగించాడు పార్థుడు ఎంతో మహానుడు భీష్ముడు, ఆచార్య ద్రోణులు హితులు మాతులు సోదరులు తదితరుల్ని చూడటమే తడవుగా మానవత్వం ఒక్కసారి పెల్లుబికింది పార్థుని హృదిలో యుద్ధం చెయ్యనన్నాడు జాతివినాశనం తగదన్నాడు కులక్షయదోషం మిత్రహత్యా పాతకం వర్ణసంకరమైన ధర్మం తాను చేయలేనన్నాడు అస్త్రాలు విడిచి దాయాదులే తనను చంపినా అందుకు వెరవనన్నాడు ఎదురు తిరగనన్నాడు ఏదో చేస్తానని ప్రతిజ్ఞలు చేసిన ఏదో చేస్తాడనుకున్న ఇంద్రతనయుడు, ఆ విధంగా చప్పబడి జావగారిపోయాడు

రక్తమాంస నిర్మిత శరీరంపై అతనికల మక్కువ, ధర్మ వ్యతిరేకత కార్యవిఫలత కృష్ణునికి చిరునవ్వు తెప్పించింది "అర్జునా! అన్నాడు "అభయమిస్తున్నా నన్నాడు వాసుదేవుడు యుద్ధం చేయమన్నాడు ధర్మం ప్రబోధించాడు

నరనరాల్లో తనను "నరుని గా చిత్రీకరించుకున్న నరుడైన అర్జునుణ్ణి, నారాయణుడైన దేవకీపుత్రుడు వృథావ్యథ తగదని, బధ్యత మరువద్దని, కర్మను చేయకపోవుటయే దోషమని వివిధ తెరగుల తెల్పాడు కర్తవ్యాన్ని విస్మరించినవానిని, కాలుడుగూడ క్షమించ దన్నాడు చెప్పింది చేయటం నీ ధర్మం చేయకపోవడం నీ ఖర్మం !"

అన్నాడు విశ్వరూపాన్ని చూపాడు సర్వధర్మాల్ని విశదీకరించాడు శ్రేయమైన విశ్వశ్రేయాన్ని తెలిపాడు మమతాహంకారాల్ని విస ర్జించి, నన్నూ నాలోని శక్తిని తెలుసుకో! బంధనాముల్ని తొలగించి, బాధ్యతల్ని గుర్తించుకో! "విశదీకరించాడు విశ్వరూపాన్ని ధర్మాన్ని, తదను గుణశక్తి సామర్థ్యాల్ని

నరుణ్ణి నారాయణుణ్ణి కమ్మన్నాడు కాకపోతే కాలగర్భంలో కలసి, నశించి, నామరూపాలు లేకుండా పోతావన్నాడు! కృష్ణుడు

భగవంతుని ప్రతీమాట పలుకు పలుకులోని పవిత్ర కర్తవ్యతా రూప గంభీరత గ్రహించిన ధనుంజయుడు చేతులు మోడ్చి "నీ యిష్టం నీ చిత్తమొచ్చిన రీతినే ప్రవర్తించి "నేను అనే జీవిగా ధర్మాన్ని నిర్వర్తిస్తానన్నాడు, అర్జునుడు

అతడొక్కడే కాదు అర్జునుడు నరుడు మనమంతా నరులమే అర్జునులమే! పరమాత్మ డొక్కడే రూపాలు పదివేలు చర్యలు ఆద్యంతాలు లేని అగమ్య గోచర వ్యాపారాలు

అందుకే సావధానంగా మనమంతా మనలోని "అర్జు నత్వాన్ని నరరూప బలహీనతల్ని విసర్జించి విస్మరించి

ఆ భగవానుని "గీత అను నిత్యం ఆరాధించాలి, సాధనచేసి తరించాలి

అందుకే మహర్షి భగవానుడు విష్ణురూపుడు వ్యాస దేవుడు భారత మధ్యమందు నిల్పిన పదునెనిమిది భాగాల "భగవద్గీత ను "గీతా భగవతి పేర తేటతెలుగులో

ఆ బాలగోపాలము అక్షరజ్ఞానులు సైతము లీలగా పాడుకొని తరించ వీలుగా ఆ పరమేశ్వరుడు గీతాచార్యుడు కృష్ణ దేవుడు పదునెనిమిది పురాణాల కర్త వ్యాస భగవానుడు, త్రేతాయుగ పునాటి కథానాయకుడు చిరంజీవిత్వమొందిన శ్రీ అంజనీపుత్రుడు కలిలోని కల్మషాదులు తొలగించి మనలను తరింపచేయవలెనన "శ్రీరామకృష్ణ శివమారుతీ స్వరూప నా సద్గురుడు శ్రీ షిర్డినాథుని ఆశీస్సులతో ఈ పవిత్రకృతిని భక్తజన విధేయుడునై భక్తజన దివ్య మందారుల కర్పిస్తున్నా

భవదీయుడు

భక్తజన దాసానుదాసుడు

వోరుగంటి రామకృష్ణప్రసాద్

ఇది గీతాజ్ఞానయజ్ఞం ఈ యజ్ఞ నిర్వహణలో
సహకరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు

అంకితం

సృష్టి అమ్మ !

ఏ లికాది బ్రహ్మపర్యంతము అమ్మ ఆదరాభిమానాల వల్ల నడపబడుతున్నదన్న నగ్నసత్యం ప్రతి ఒక్కరికి తెలుసు

అందుకే నన్ను కనిపెంచి ఈనాటి నా ఔన్నత్యాన్ని భౌతికంగా చూడలేకపోయినా "నా తల్లి సువర్చలాంబ ను కనీసం ఆ అమరలోకాలనుండైనా ఆశీర్వదించమని అర్థిస్తూ

"ఈ జీవికి దేహ జ్ఞానములనొసగి "నేను అని చెప్పుకునే "దేహా ఏ జీవాన్ని ప్రసాదించిన దేహమొసగి కంటిరెప్పలా కాచి బ్రోచిన నా తండ్రి శ్రీ వోరుగంటి వెంకటసూర్యప్రసాదరావు గారికి నన్ను కేవలం పెంచినా నా గురించి నిరంతరం ఆలోచించే తల్లిగ నిలిచిన తల్లి మరో తల్లి శ్రీమతి అనంతలక్ష్మీప్రభావతీదేవి గార్లకు

కృతజ్ఞతాంజలు లర్పిస్తూ నా సుకృతి "కృతి ఈ

"గీతా [illegible]తి"

అంకిత మొనరుస్తున్నా !!!

[illegible] ప్రతి పొందిన

మమతాను రాగబద్ధుడు

— వోరుగంటి రామకృష్ణప్రసాద్ (బాబు)

ధరసఘసమౌ వోరుగంట వం జుండ రామకృష్ణుడ
సువర్చలాంబా ప్రసాదరాయి జేష్ఠపుత్రుడ హనుమ్భక్తుడ
షిర్డిసాయి శిష్యవరుడ శ్రీకరంయామ్మ భక్తివరల
ఈశ్వరాజ్ఞగ తెచుగుచేంతి ఇం మభక్తులు పాడుకొనగ

గీతా మహత్మ్యం

1 ఏమహాత్మ! ఓ నామా! భక్తిలేక బాధలొందు
మనుజవర్యుల [illegible] గాచు, ధర్మమార్గమును తెల్పుము
2 అనుచు అడగ ధరాదేవి, లక్ష్మీనాథుడు ప్రేమనొంది,
తెలియచేసె భూమిదేవికి, అదియే "గీతా"
మహాత్మ్యమ్మ!
కర్మమార్గము [illegible], కర్మలందురు "గీతా" భగవతీ
స్మరణ మాత్రము చేత, దేవి, కర్మవీడి సుఖమునొందు!
4 మహాపాపములు చెప్పనైన, చేసి "గీతా" జపము చేయ
పాపమన్నది ఎరుగజాలడు, పాపకర్మము బారిపడడు
5 ఎచట 'గీతా' పఠనమౌతున్నదో, ఎచట నిత్య స్మరణ
జరుగునో
అచట సర్వతీర్థములు "ప్రయాగ"గుండును దేవి
వినుము!
6 సర్వదివ్యులు [illegible], ఋషులు సర్వదేవతాదులు
నారదాది భక్తవర్యులు, సహాయమ్ము చేయనిలతురు!
7 ఎచట గీతను [illegible] శ్రవణము జరుగునో
అచట "ధరణి" [illegible] నిజము!
8 "గీతే" ఉత్తమ శాస్త్రమిది, 'గీతే' శ్రేష్ఠ
గ్రంథరాజము

"గీత" దివ్యజ్ఞాన వశేమున, త్రిలోకమ్ములు
కాచు చుండెని

9 పరమ విద్యయనగ "గీత", బ్రహ్మరూపము, దేవి, గీత
అక్షరాత్మక నిత్య సత్య ప్రణవ సర్వము "గీత"
వినుము!

10 చిదానందుడు కృష్ణ దేవుని, ముఖమునుండి పొందె
పార్థుడు
వేదజ్ఞాన తత్వమంతయు, వేదమూర్తినుండి పొందెను!

11 నిర్మలమాత్మ శుద్ధ మనమున, గీతసర్వము జపముచేయ
లభ్యమౌను జ్ఞానమంత, పరమ పదముకూడ నొందు!

12 గీత సర్వము చదువ నేరని, వారు "గీత" సగము
చదివిన
"గోవు"దానము చేసినంత, ఫలము నొందు
"పుడమి" దేవి!

13 మూడువంతుల గీత చదువ, "గంగా" స్నాన
ఫలిత మొందు!
ఆరో భాగ పఠనమందు సోమయాగ ఫలమునొందు!

14 నిత్యమొక్క అధ్యాయమ్ము, భక్తితోడ చదువువారలు
రుద్రలోక మొంది చిరము, రుద్రగణముల కలయుదురు!

15 అధ్యాయ మందున నాల్గో భాగము, చదువువారలు
"ధరా" దేవి,
శ్రేష్ఠ మానవ జన్మనొంది, "మనువు కాలపు"
సుఖము లొందు!

16 ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఏడు,
పదియుగాక,
అర్ధ శ్లోకము చదివినంత, చంద్రలోక మొందు సత్యము!
17 మరణమొందు తరుణమందు, "గీత" పఠనము
సల్పు నరుడు
ఉత్తమంబౌ మనుజ జన్మపొందు ధారుణి పుణ్యమొంది
18 సురల జన్మ మొంది నరుడు, మరల "గీతా" పఠనసలుప
ఉత్తమంబౌ మోక్షమొందు, "గీత-గీత" నముక్తి నొందు
19 మహాపాపము చేసి కూడ, "గీత" వినగాసక్తుడవగ
విష్ణుదేవుని చెంత నిలుచు, విష్ణునిలయము చేరునతడు!
20 నిత్య గీత స్మరణ చేయుచు, వివిధకర్మల మస్థయుండు!
మనుజ వర్యుడు వీడ దేహము, జీవన్ముక్తుడు
శ్రేష్ఠ నరుడు!
21 ధరను "గీత" నాశ్రయించి, జనకుడాది రాజచంద్రులు
వీడిపాపము చనరి పుణ్య, పథమునందు "పుడమి" వినుము
22 నంత "గీత" పఠన చేసియు, మహాత్మ్యమ్ము విడచునరుని
జపము నంతయు నిష్ఫలమ్మగ ఫలితమందని శ్రమయే!
ధారుణి!
23 ఇట్టి గీతా మహాత్మ్యమ్ము, "గీత" తోడ జపముచేయ
సుఖము నొందు ముక్తినొందు, సర్వశ్రేష్ఠ పదమునందు
24 అనుచు తెల్పగ సూతవర్యుడు, శౌనకాది ఋషులకెల్ల
అట్టి దానిని తెల్గుజసే, రామకృష్ణుండిలను భక్తి!

గీతా ప్రార్థన

1 మహాభారత "సుధా" సర్వము
మహావిష్ణుమోహంబు నందున
"గీత" యనెడు దివ్యగంగ నాలగ్రోలని జన్మమేలా!

2 ఉపనిషత్తుల "గోవు" చేసి కృష్ణదేవుడు పాలుపితుక
అర్జునుండు "దూడ" ఆయె 'గీత' యాపాలను తాగి మెచ్చె
అట్టి గీతా పాలుగ్రోలెడు, మనుజవర్యులు ధన్యులిలను
జన్మమన్నది కానబోరు, "గీత" గ్రోలుటే ధన్యమిలను

3, సర్వశాస్త్రము లనగ "గీత" సర్వ దేవం బనగ
"విష్ణువు"
సర్వ తీర్థంబనగ "గంగ" సర్వ వేదుండనగ "మనువు"

4 "గీతా" గానము చేయ మిగులను అన్యశాస్త్రము
లేల యికను
విష్ణుదేవుని మోహము వెలుగు, మోక్ష మొసగే
శిక్ష "గీత"

5 నూరు గీతా కృతుల నెవరు, ధన దానము చేయగలరో
వారు బ్రహ్మ పదము నొందెద, శాశ్వతమ్ముగ
నుందు రచట!

6 కొంచమైనను గీత చదువ, కొంచమైనను గంగ త్రాగ
కొంచమైనను విష్ణు స్మరణ, చేయ వానిని
చేర డెముడు!

7 సంసార సాగర మీద ధరను, గీతయనెడు నావకొనుము
విష్ణుదేవుని చరణ సన్నిధి! నొసగుదివ్య బాట "గీత"
8 వ్యాసుడంటే ఎవరో యనక, విష్ణుమూర్తియె
వ్యాస దేవుడు!
9 మహాభారత మధ్యనున్న, దియు నెంమిది భాగ గీత,
నొసగ మనకు విడచింరె, ఎంత పుణ్య వ్యాసుడంరె
10 నిత్యమిలను గీతంచదను, ఒక్క భాగ ము నన్నవారలు
హీనపక్షము చదువ వలెను శ్లో ఒక్ పదియైనసత్యము
"గీత మహిమ" తోడ పఠనము, సలుపు వెంతో
శ్రేష్ఠమయ్యా!

1 అర్జున విషాదయోగము

1 ధర్మక్షేత్రము కురుక్షేత్రము, వీరులందరి తోడనుండ
నాదుసుతులు పాండుపుత్రులు, ఎటులనుంటిరో తెల్పు
సంజయా!
2 కనుపె యొసగిన వ్యాసశక్తిన, సంజయుండు యుద్ధ
కథనము
చెప్పసాగెను వింతలింక, కురుశ్రేష్ఠుకు మోహమొంద!
2 పాండుపుత్రుల వ్యూహచతురిత గాంచి అడిగెను ద్రోణ
దేవుని
నీదుపుత్రుడు సార్వభౌముడు "రా-రాజు!" యనెడు
నామధేయుడు

3 బుద్ధిమంతుడు నీదుశిష్యుడు, ద్రుపద రాజసుతుని తోడ,
పన్నినట్టి సేనచూడుడు, వాటి వివరం చేసెదిపుడు!
4 వీరవర్యులు విల్లుకాండ్రు, మేటియనగ పొంగిపోయెదు
ధీర భీమ, అర్జునాదులతోడ నిలచిరి శూరవర్యులు
5 యుయుధాన విరట ద్రుపద, యుద్ధరంగపు శ్రేష్ఠ మూర్తులు
యుధామన్యుడాది ప్రముఖులు, కదనరంగ శ్రేష్ఠ వర్యులు
6 వీరవర్యుండు శైవరాజును, అభిమన్యుడాది ద్రుపద పుత్రిక
సుతులు శూరులు మహారథులు, మనతో తలపడు తరుణమందున
7 "మహామహులే మీరు స్వామి!" ఐన మనదు శక్తి తెలిపెద!
ఘనులు వీరులు శ్రేష్ఠవర్యులు, మనకు కలరు "ద్రోణ" దేవ!
8 తమరు, "భీష్మ" తాతపాదులు, వీరకర్ణ కృపాచార్యులు
అశ్వత్థామ సోమదత్తుడు, వికర్ణాది ధీరవర్యులు
9 వేలకొలది వీరవర్యులు, ధీర శూరులు ప్రాణమొసగి
స్వామిసేవల స్వర్గమొంద, నిలచినారు మనతో స్వామి!
10 భీష్మదేవుల సేనచూడగ, భీమసేనుని శక్తిముందర
హీనమనగ వెలితి నొసగుచు నుంత కనబడుచుండె స్వామి!

11 మీరందరు స్థలముల మీరు నిలచి భీష్మదేవుని రక్షచేయర
కోరుచుంటిని కావుమార్య! ద్రోణదేవా శౌర్య
మొప్పగ!
12 వృద్ధకురుడు గాంగపుత్రుడు, భీష్మదేవుడు శంఖమూదే
కుటిలనీతి సార్వభౌముడు, రారాజు మదిన మోద
మొందే!
13 వేనవేలుగ శంఖభేరులు, వీరణమ్ములు వివిధ భేరులు
చెవులు పగుల మ్రోగుచుండగ యుద్ధరావము
అచట వెలిసె!
14 దివ్యగజ్జెలు లనగ తెల్లని శ్రేష్ఠ అశ్వరథము నందున
వాసుదేవుని ప్రతిపార్థుడు పరవశించి చూచు తరినే
దివ్యశంఖానాదరవము కర్ణభేరులు పగులురీతి
దిశలు దద్దరిల్ల హొగ వీరవర్యులు పొంగిపొరలే!
15 కృష్ణదేవుడు పాంచజన్యము, అర్జునుండు దేవదత్తము
పౌండ్రకమ్మును భీమసేనుడు, 'అనంత విజయము'
ధర్మపుత్రుడు
16 సుఘోషమ్మును నకులుడు, మణిపుష్పకంబును
మాద్రిసుతుడు
గుండెలదరు పెను ఘోష, పుడమి యెల్ల క్రుంగచేసె!
17 వింటి యుద్ధపు మేటియును, కాశీరాజు దుష్టద్రుమ్నుడు
శిఖండ్యాది మహారథులు, విరాటాది రాజచంద్రులు
18 "విజయవిరుదు" యనెడి ఘనులు, సాత్యకాది ద్రుపద
వర్యులు
యాజ్ఞసేని పుత్రులంతా, పార్థపుత్రుడు తోడకూడి

దివ్యశంఖారవము చెలరె దిక్కులన్ని బెదరురీతి
కౌరవబలము చూప భీతులు, వినగ భీకరశంఖ గర్జన!
19 భూమిభయమున దద్దరిల్లెను దివ్యశంఖా ఘోషవినగ
కౌరవాదుల హృదయాలు పగిలె, వింతభీతి నుంత గలిగె!
20 ధార్తరాష్ట్రులవారియుగాంచిన, కపిధ్వజుడు నారికూర్చెడు
తరుణమందున కృష్ణదేవుని, కోరె కొక్క కోర్కె
ప్రియముగ
21 "కృష్ణదేవా! ఉభయసేనల మధ్య నిలుపుము మనదు
రథము
ఒక్కసారి చూడగోరితి వీరవర్యుల, ధార్తరాష్ట్రుల!
22 యుద్ధరంగమునందు నేను విజృంభింపబోవు తరిన
చూడగోరితి వారలందరి, వీరవర్యులతోడ కృష్ణా!
23 దుర్యోధనాది దుష్టమూర్తుల సభను గోరెడు వీర
వర్యుల
చూచెదయ్యా నేను కృష్ణా! యుద్ధవేళన క్రుద్ధులవగ!
24 కుంతిపుత్రుని కాంక్షనెరిగిన కృష్ణదేవుడు రథము
క్షణాన
ఉభయసేనల మధ్య నిలిపె చూపుచు ఘన శత్రుసేనల!
25 "చూడు మర్జున! ధర్మద్రోహుల, కౌరవాదుల చెంత
నిల్చిన
రాజచంద్రుల, శ్రీమహామూర్తుల యుద్ధరంగ ప్రవీణ
వర్యుల!
26 తండ్రితాతల హితులగురువుల, మేనమామల అన్న
దమ్ముల

సుతుల మనుమల చూచెనొందిశో, అర్జునుండు యుద్ధ
భూమిన!

27 మిత్రవర్యుల బంధుజనుల, మా మలందరి నచటగాంచిన
అర్జునుండు ఒక్కక్షణము, అటులె నిలచి యిటుల
పలికె!

28 మిగుల ప్రేమకరుణాదయలు, వెల్లివిరియు గళముతోడ
శత్రుసేనగనున్న తనదు, వారలందరి నచటగాంచి
29 కనులు యదిరెను కింరమదిరెను, దేహమంతయు
చచ్చు పడియెను
వణుకుచున్నది గాంచివారల, ధైర్యమున్నదిలేక దేహము
30 శత్రు గుండెల ఎండిచేయు, నాదు గాండివమ్ము నేడు
చేతినుండి జారుతున్నది, మరియు స్వస్థత తప్పుతున్నది!
31 దుష్ట శకునము లెన్నో ఇపుడు, కను సకెదురీతికనబడె
ఏలనయ్యా యుద్ధమిపుడు "కేశవా!" నా మాటవినుము
32 రాజ్య మొద్దు నాకు విజయ మసలేవలదు వాసుదేవ
రాజ్యభోగము లేమి సుఖము నొసగు మాకు
యాదవేంద్రా!

33 భోగ మొసగే సౌఖ్యమొసగే, వీరవర్యులు వీడిసర్వము
ప్రాణమొసగ నిలచినారు, ఏమి సుఖము? ఏలభోగము?
34 తాత తండ్రులు హితులు గురువులు మేనమామ
మామ మరదు
మనుమ[illegible] [illegible]వినకూం ఏలనయ్యా బోగమిం?

35 మాధవా! మధుసూధనా! ప్రభు! మూడు లోకము
లొసగ నాకు
చంపనయ్యా! వీ ల దని చంకనయ్యా, నేను చంప!
36 ధార్త్రరాష్ట్రుల చంప మాకు, వినుము కృష్ణా
ఏమి ఫలము?
ముఖ్య చంపెడు వారి నసలు, చంపు టన్న దే
గొప్ప పాపము?
37 బంధనాదులు త్రెంచు వారల, బంధుజనులు
యనుచు మరచి
చంపి నంతనే సుఖము కలుగా! ఏటి కయ్యా
అట్టి సుఖము?
38 కులక్షయము చేయ దోషము, మిత్ర ద్రోహము పాత
కమ్మె
లోభ బుద్ధిన వారు దీనిని, విడబ ఘచ్చన వీరనిమ్మె!
39 "కుల క్షయము" యనెడు దోషము, తెలిసి గూడ
చేయ పాపము
నాకు మనసు యొప్పకున్నది, తెలిసి చేయుట వినుము
నేను
40 కుల క్షయము చేయించునపుడు, సనాతనమ్మౌ ధర్మమంత
అంతరించును భ్రష్టమగును, చూడ ధర్మము
హ్రూదిననుంత!
41 ధర్మమార్గము వీడినట్టి, స్త్రీలు "మాధవ!"
చూడనయ్యా!
వీడి ధర్మము కులము సర్వము, వర్ణసంకర లౌపురయ్యా?

42 సంకరంబున నరకమొంది నాశెంచెను కులము యంత
పితృుతరులు పిండతర్పణ, క్రియలు లేక పతన
మౌదురు!

43 వర్ణసంకర హీనజాతులు, కులము ధర్మము పాపమనుచు
భతి ఎరుగక జాతి మొత్తము నాశనమ్ము చేతురయ్యా!
44 కులము ధర్మము సంకరమ్ము చేయువారలు నరక
మందున
పెక్కు కాలము యుందురనుచు, వింటినయ్యా
నేను కృష్ణా!
45 రాజ్యకారణమయ్యొ కృష్ణా! బంధుజనుల చంపు
పాపము
హీనమనగ మమ్మపట్టె, పాపరూపమునందు త్రోయు!
46 ధార్తరాష్ట్రులు హస్తు మీరి, చంపనిమ్మె మమ్ము
కృష్ణా!
ఆయుధమ్మను నేను ఎట్ట, అదియే నాకు మంచిదయ్యా
47 అర్జునుండు పలికినావిధి, అస్త్రరాజము లన్ని విడిచి
వాసుదేవుని రధమునందు, ఖేదమొందుచు కూల బడియె!

o o o

వ్యాసశక్తిని సంజయుండు పలికినట్టి కధనమందున
"అర్జున! విషాదయోగము" రామ కృష్ణుగు తెనుగుచేసె!!

2 సాంఖ్యయోగము

1 కృంగిపోయిన పాండుసుతునీ, అశ్రుజాలు భయము చూచి
కృష్ణదేవుడు పలికెనిటుల, ధైర్యమెంతో కూడ బలుక!
2 సజ్జనాదులు మెచ్చనట్టి స్వర్గధామము దొరుకనట్టి
కీర్తినీయని కల్మషమగు భావమెటుల పొందినావు!
3 పౌరుషమ్మును పొందు మర్జున, నపుంసకుండవు కాకనీవు
శత్రురాజుల హతము చేసెడు ధైర్యమొందుము వేగమిపుడు!
4 పూజనలిపెడు భీష్మదేవుని, ద్రోణుడాది గురువు హితుల
ఎదుర నిలచి పోరుటెటుల? యనుచు అడుగ సాగె పార్థుడు!
5 విద్య గఱపిన నొజ్జ చంపి నెత్తురోడే సిరులు కోరే
భోగభాగ్యములేల కృష్ణా! బిచ్చమెత్తే సుఖము చాలు!
6 మంచిచెడుల భేదమెరయక, జయము మాటయు జాడ నెరుగక
ధార్తరాష్ట్రుల చంపి భోగము, లొందమనము మమ్ము వీడా?
7 లోభదృష్టిన మందబుద్ధిన, ధర్మమార్గము మరువ చిత్తము
శరణుపొందితి కోరెధర్మము, కృష్ణ! దేవా! కరుణ పూనుము

8 క్రుంగ దీసెను శోకమందున, శత్రురహిత రాజ్యమైనా
ఇంద్ర పదవి సైతమొంది, సుఖమియన్నది పొందలేను
9 పార్థు డావిధి పలుక పురుషుఁ, చెంతనిలచి దిగులుచెంద
నవ్వుచూ నీరీతి పలికే, నవ్వు మువ్వేడు నవ్వురేడు
10 ఏడ్వకూడని వాటికోర్చి, ఏడ్చుటెంతో పాపమయ్యా!
బుద్ధిమంతులు చావుకోర్చి, ఏడ్వరయ్యా ఎపుడుకూడ!
11 గతము నేను నీవు కూడ రాజులాదరు కలరు లేరా!
వుందుమయ్యా ముందుకూడ! వుండమని నేననుటలేదు
12 దేహమయ్యో పోయినంత ఆత్మ నిత్యము సత్యమయ్యా
అనుచుపలికెను కృష్ణదేవుడు అర్జునుండు ధైర్యమొంద
13 దేహమందున ఆత్మనిలిచి బాల్యయౌవన ముసలితనము
ఎటుల పొందునో అటులె మరల దేహమొందుట
జ్ఞాని తెలియు
14 చలియు వేడి సుఖము దుఃఖము చల్లగా నను చేరుచుండు
అనిత్య ద్వంద్వము లివియె పార్థా! ఆకరింపక నూరడిల్లుము
15 పురుషశ్రేష్ఠుడ! సుఖము దుఃఖము, బాధనొందని ధీర
వర్యుడ!
మోక్షమొందెను యోగ్యుడనగ, తెలుపుచుంటిని
వినుము పార్థా!
16 సత్తుకలదు, "లేదు" అనకుము, ఆత్మకలదు ఏది
యనకుము?
తత్త్వపరులా సత్త్వచింతన, చూచినారు చోద్యమనకు!
17 నాశమనగ లేని శక్తి, నిండియున్నది సృష్టియంత
సృష్టిచేసెడు శక్తినెవడు, నాశనమ్ము చేయలేడు!

18 నిత్యసత్యుడు దేహియగుచు, నాశమెరుగని స్వాను
భవమున
తెలియరాని వురిచూడు, ఆత్మకెవ్వో గృహములనుచు
సత్యమెన్నడో తెల్పినాడ, యుద్ధమిపుడే చేయుమయ్యా!
19 ఆత్మచంపుట చెల్లదయ్యా ఆత్మచావదు కత్తికయ్యా!
శస్త్రమైనా, అస్త్రమైనా, ఆత్మనుండది సోహమయ్యా!
ఆత్మ తెలియని మూర్ఖుడెవ్వడో చంపినానను భావమొంద
తెలుపు మాటల వీడిపువు, జ్ఞానమొందీ యుండు
నమువుము!
20 పుట్టడయ్యా ఈతడెప్పుడు, పుట్టుటనెడు మాట ఎఱుగడు
గతమునుండి ఇపుడు లేడను, భావమిచట పనికిరాదు
పుట్టుటుంటే గిట్టుటయ్యా నట్టనపుడు గిట్టడెపుడు
జననమరణ మెరుగనీతడు, నిత్యసత్యుడు, సత్యమెపుడు!
2 నాశమెరుగని జన్మలేని, మార్పు తెలియని వ్యక్తి నెవరు
చంపుటెటులు? చచ్చుటెటులు? చంపినానను భ్రాంతి ఏల?
22 పాతవస్త్రము నెటుల నరుడు, విడచి పుచ్చుకో అటులె
ఆత్మ
జీర్ణదేహము విడచిపుచ్చి, క్రొత్తదేహము పొందు
నెరుగుము
23 ఆయుధమ్ములు అంటరాని, అగ్ని అసలే అంటుకోని
గాలి నీరు సోకలేని, వింత శక్తిగ ఆత్మ నెఱుగుము!
21 చట్టుబడదు, కాల్చబడదు, ఎండ వానకు తడువడాతడు
నిత్యసత్యుడు, స్థిరపురూపుడు, జన్మమన్నది తెలియ
డాతడు!

25 ఇంద్రియములకు లొంగిబోని, వ్యూహకందని వ్యక్తి యాతడు
విచారమెరుగని వ్యక్తి యాతడు, వివేకమొంది నడువు ముందుకు

26 ఆత్మనాశన మొందుయనుచు, జననమరణము నిత్య మనుచు
భ్రాంతిపొంది శోకమొందకు, కుంతిపుత్రా! ధైర్య మొందుము!

27 పుట్టుటున్నను చావుతప్పదు, చావు వచ్చిన పుట్టు కుండను
ఆపలేనిరంథి చక్రము గూర్చి మోహము శోక మొందకు!

28 గతము ఎఱుగని స్వాగతముండుచు, జన్మగూర్చిన రోదనేల?
ఎన్న నల రేపు తెలియని సృష్టిగూర్చియు శోకమేల?

29 ఆశ్చర్యమొందును, ఎంతెంచును, ఏమి తెలియక కలత పడును?
తెలియరాని, తెలియలేని, ఆత్మగూర్చిన వాద మొందుకు?

30 కుంతిపుత్రా సర్వ జీవుల, చంపెననుచు తలపబోకుము
చావురాని, చావులేని, ఆత్మగూర్చియు ఖేదమొందకు!

31 నీదు ధర్మము విడవలవు, యుద్ధభూమిని వీడిపాఱిన,
క్షత్రియుండువ, నీవు పార్థా! క్షాత్రముగా సాగు ముందుకు

32 స్వర్గద్వారము తెరచియుండు, యుద్ధమందున వీర! అర్జున!
అట్టి మరణము పొందుటన్నది, సౌఖ్యమగును క్షత్రియులకు!

33 ఇట్టి యుద్ధము చేయకున్న, నీదు ధర్మము విడచినటులే
ధర్మయుద్ధము చేయకున్న, పాపకీర్తిని పొందెదీవు!

34 నీదు క్షాత్ర మపఖ్యాతిగ, లోకులెల్లరు చెప్పుకుందురు
అంతకన్న మరణమొందుట శరణమనుచు దూకు ముందుకు!

35 కర్ణయోధులు, మహావీరులు, నీదు భీతికి నవ్విపోదురు
భిరుడనుచు వెక్కిరించ, నీదు బ్రతుకు చితికిపోదా!

36 నీదు బలము నిందనొంది, శాత్రవులకు నిలయమయిన
గతమునొందిన కీర్తిశక్తి వ్యర్థమగును వినుము పార్థా!

37 మరణమొందిన స్వర్గమొచ్చు జయము నొందిన రాజ్యమొచ్చు
కీర్తికాంతను పొందయర్జున! నిశ్చలంబుగ పోరు సల్పుము!

38 సుఖము దుఃఖము, లాభనష్టము, జయము అపజయ మనుచుతేలువక
పాపమొందని పోరుసలుప, సిద్ధమవ్వుము, వీర! అర్జున!

39 పాపచింతల పాఁద్రోలు సాంఖ్యమనగా నిదియె పార్థ
కర్మబంధన తొలగచేసెను, జ్ఞానశక్తిని వింతవినుము!

40 మోక్షమొందగ చేయు కర్మము, ఈదుధర్మము కట్టికుడపదు

యోగధర్మము 'ఎల' యనగ, తలచి సాగుము
కుంతిపుత్రా

41 సాంఖ్యమందున నిశ్చయమగ్గా బుద్ధియోగేటు వినుము
అర్జున!

జ్ఞానహీనుల 'బుద్ధు' లనగా చెప్పజాలరు వేనవేలు!!

42 కర్మకలనని ఒక్కవాదములు, వాదులాడుచు గొప్పగాను
యోగబుద్ధిని విని తెలవరు, చెప్పుచుంటిని వినుము నీవు

43 కామయుక్తులు స్వర్గమందలి, భోగభాగ్యము
లొందగోరి

"జన్మనొసగెడు హీనమైన, కామమందున తగిలినిల్చిరి

44 భోగమందె ప్రీతి లగి, సుఖములందున తిరుగుచుండెడు
బుద్ధినిలువదు సాంఖ్యమందున, యోగమందున ఎంత
చెప్పిన!

45 మూడుగుణము లు తెల్పు వేదము, నీకు లేవా మూడు
గుణములు

ద్వంద్వ మెరుగని సుఖము దుఃఖము, యోగక్షేమా
తీతు డౌచు

నిత్యసత్వపు గుణము నంపి, అప్రమత్తుడ వగుము యర్జున

46 చిన్నదైనా పెద్దదైనా కప్ప గుంటయు నూయి యర్జున
అటులె తత్త్వజ్ఞానఫలితము వేదకర్మ ఫలితమందయు

47 కర్మచేయుట కొంతవరకు కర్మకే ప్రాప్తి కాదు
ఫలము కోరక కర్మనొల్లక, నిత్య కర్మల చేయ మానుము

48 జ్ఞానమొందుట పొందకుండుట సమముగున్న యోగమగును
ఆశ్రయించుము దాని నీవు దేవదేవుని ప్రేమనొసగి
సంగమొందక కర్మచేయుట, శత్రుమర్దన నీదు ధర్మము
49 భేదబుద్ధిన చేయు కర్మలు ఫలిత మీయవు సాంఖ్యమందున
పాపహేతువు తాచుజన్మ, నొసగు బీజము లవియె పార్థా!
50 సమతబుద్ధిన పుణ్యపాపము వీడి నీవు కర్మచేయుము
యోగమైనా ఇటులచేసిన సిద్ధికలుగును వినుము భారత!
51 కర్మలొసగెడు ఫలము వదిలి, బుద్ధిమంతులు బంధమొందక
జన్మమెరుగని స్వర్గమందున, సకలభోగము లందు కొందురు
52 మోహం, కలుషము వీడినీను, బుద్ధియెపుడు శుద్ధమగునో
విన్నదానికి, వినెడుదానికి, వేపమొందవు కుంతిపుత్రా!
53 శ్రుతులు తెల్పిన భావనమ్ములు నీదుబుద్ధిన నిండియున్నను
వికల్ప మొందక ఆత్మగూర్చి వివేక మొందెను చింత చేయుము!
54 "స్థితప్రజ్ఞుం" డనగ తెలుపుము, "సమాధి" యనగ తెలియ చేయుము!
వివరమడిగెను వాసుదేవుని, కరము మోడ్చి కుంతి పుత్రుడు!

55 కామ్యమొందక దేవదేవుని, వదిన చూచెను వాడు
మహిన
స్థితప్రజ్ఞుండనగ తెలియుము, అనుచు చెప్పసాగె
కృష్ణుడు!
56 సుఖము దుఃఖము భయము రాగము, క్రోధమెరుగని
వాడేమునుడు
స్థితప్రజ్ఞుండాతడనగ, మానియనగా చెల్లు భారత!
57 శుభాశుభముల చింతలేక, దేహమందున భ్రాంతి
నొందక
జీవించు మానవే మునుడు భువిన, వివేకమచట
స్థిరము గుండును
58 కూర్మమువలె ఇంద్రియాదుల విషయవాసన లొందకుండ
ఇంద్రియంబుల నుండి కూర, మాచు బ్రతికెడు
జీవి ధన్యుడు!
59 విషయ మెరుగని జీవి కెన్నడు, ఇంద్రియాదుల
వాసనుండదు
బ్రహ్మమందున నిలచి యాగెడు, పరబ్రహ్మము
నొందు పార్థ
60 బుద్ధిమంతుడు నైనకూడ, ఇంద్రియంబులు దేహియొక్క
మనసు పట్టిలాగుచుండు, విషయవాంఛ లవియె పార్థ
61 ఇంద్రియంబుల చిక్కబట్టి, విషయవాసన లదిమిపట్టి
పరబ్రహ్మము "నేనే" యనెడు, వాని చెంతనే
ప్రజ్ఞ నిలచును!

62 విషయమందున నిల్పువానికి కోర్కెలెన్నొ
పెరుగు పార్థ!
కోర్కె తీరకున్న కోపము, పెరుగనయ్యా కాంక్ష క్రోధ!
63 క్రోధమూనిన తొలగి జ్ఞానం, స్మృతియు కూడ
భ్రంశమొందు
కార్యకారణ జ్ఞానమెరుగని వాటివలన జీవి తొలగును!
64 రాగద్వేషము వీడిజీవి, అన్నివాసనలన్ని విడచి
ఇంద్రియంబుల నదిమిపెట్టి కార్యమొందును,
స్వాస్థ్యమొందును!
65 నిర్మలాత్మను దుఃఖమెంతయు దూరమగును తెలియు
మర్జున
ఆత్మ రూపుండాతడేను, దుఃఖమంతయు విడచి
బ్రతుకు!
66 ఆత్మకట్టడి లేనివానికి, ఆత్మజ్ఞానము అసలు అంటదు
అట్టివానికి భావనెక్కడ? శాంతి ఎక్కడ? సుఖము
ఎక్కడ?
67 విషయవాసన పైకిలాగ, ఇంద్రియంబులు మనసు నొత్తె
వివేకవంతుని చింతలన్నియు, గాలితాకిడి ఓడయాను!
68 కనుక అర్జున! ఇంద్రియాదుల విషయవాసన లందు
నిలుపక
చూచు వాడే ధన్యుడిలను, పుడమియందున పురుష
శ్రేష్ఠుడు
69 రాత్రియందున మేలుకొనుచు, పగటిపూటన
నిదుర నొందు

జ్ఞానియౌతడు పుడమినందు, మౌనియతడు విను । పార్థా!

70 సంద్రమందున జలము లెన్నో, చేరి స్థిరముగ నిలిచి యుండు
అటులే కోర్కెల మరిచి దాచి, శాంతి గాంచును వాడే ధన్యుడు

71 కామ్య మెరుగక, కాంక్ష గొనక, అహంకారము అసలు లేక
నాది నేనను భేదమెరుగని, వాడే శాంతి నొందు ధన్యుడు

72 ఇట్టి స్థితిన పరబ్రహ్మము, నిల్చియుండు ముక్తినొసగు
అంత్యమందుననైన పార్థా బ్రహ్మమూర్చి చింతచేయ

o o o

అనుచు చెప్పెను సంజయుండు, పార్థకృష్ణుల వాదమంత
వ్యాసమౌని నొసగు శక్తిన, వినగ వేగిర మొందు విభునకు!
అట్టి సాంఖ్య యోగమంతయు, రామకృష్ణుడు తెనుగు చేసె
తేట తెనుగున పాడుకొనగ, పుడమి భక్తులు మోద మొందు!

ooo

3 కర్మ యోగము

1 కర్మయోగము కన్న బుద్ధి గొప్పదనుచు కృష్ణ నీవు
కర్మ మందున మరల నిలుప, మనుచు పల పలుకుచుంటివి
2 రెండు విధముల నున్నవయ్యా నీదు మాటలు
తెలియ కున్నవి
నన్ను కావగ ఒకే మార్గము, చూపు మనుచు
వేడె పార్థుడు!
3 జ్ఞాన వంతులు జ్ఞాన యోగము, కర్మ మూర్తులు
కర్మ యోగము
చేయు నిర్ణయమెప్పుడో జరిగెను, నాదు చేతనే కుంతిపుత్రా
4 యజ్ఞ కర్మలు చేయనంతనే, కర్మ శూన్యుం
డవడు ఎవడు!
చేయతగిన కర్మవీడ, సిద్ధి పొందదు యనుచు కృష్ణుడు
5 కర్మ చేయువిరామ క్షణము భువిన వుండగ జాలడెపుడు
ప్రకృతందలి గుణములొంది, కర్మచేయును
మనుజ వర్యుడు
6 కాళ్ళు చేతులు కట్టిపెట్టి విషయవాసల లందు మెలిగెడు
మూఢభక్తులు మోసగాడిగ, భువిని చెప్పబడునుపార్థ
7 ఇంద్రియంబుల నిగ్రహించి, ఫలమునందు తృష్ణలేక
కర్మచేసెడు వాడు ఘనుడు "మిథ్యా"
వాది కన్న అర్జున

8 నిత్య కర్మను విధిగ చేయుము, చేయకుండుట
ఎంతో పాపము
కర్మ చేయని జీవి జన్మ, సార్థకంబు కాదు భారత
9 ఇతర కర్మలు ఎన్నియైనను, లోక బంధన
హేతు మూర్తులు
కను అర్జున ఫలము కోరక, యజ్ఞ కర్మము
చేయ బూనుము!
10 సృష్టి చేసెడు సమయ మందున, బ్రహ్మదేవుడు
ప్రజల ఎలవి
యజ్ఞ వృద్ధిన కామ్య మొంది, యిష్ట సుఖముల
నొంద కోరె
11 యజ్ఞకర్మల చేత దివ్యుల గారవించి కామ్య మొందుడు
యజ్ఞ కర్మకు తృప్తి నొందిన దేవతాదులు మిమ్ము కాచు
12 యజ్ఞమందున తృప్తి నొంది, కామ్యమొసగిన
దేవతాదుల
తిరిగి తృప్తిపరుచ కొల్లని, వారు ధూర్తులు
ధర్మ సోదరు!
13 యజ్ఞ శేషము నొంది ప్రతి అనుభవించెడు
వారు పుణ్యులు
దేవతాదుల విడచి తమకై సుఖము
లొందెడు వారు పాపులు
14 అన్నముందున జీవి జననము, మేఘ మందున
అన్న జననము
యజ్ఞమందున మేఘజననము కర్మవలనను యజ్ఞజననము

15 కర్మ జననము వేదమందున, వేద జననము
బ్రహ్మ మందున
వేది సర్వము యజ్ఞమందున,
బ్రహ్మ రూపగ నిలచి యున్నది!
16 ఇట్టి జగత్ చక్రరాజము, వీడి నడిచెడు వాడు పాపగ
ధూర్తుడౌచు వ్యర్థ జీవిగ బ్రతుకు చుండుట
పార్థ! గాంచుము
17 ఆత్మయందే నిలిచి వెలుగు ఆత్మయందే తృప్తినొందు
ఆత్మయందే తుష్టి నొందు వ్యక్తి పొందెడు కర్మలేదు
18 అట్టివాడి లోకమందున చేయవలసిన కర్మలేదు
కర్మచేసిన, చేయకుండిన హానియన్నది యెరుగడాతడు
19 కనుక ఫలమును విడిచినీవు కర్మచేయుము పురుష శ్రేష్ఠా
"ఈశ్వరార్పణ" యనుచు చేసెడు కర్మ యందునే
ముక్తి కలదు!
20 జనక భూపతి మొదలు జ్ఞానులు కర్మ చేతనే
ముక్తినొందిరి
"కర్మచేయుట లోకక్షేమము" అనుచు కర్మను
నీవు చేయుము
21 శ్రేష్ఠవర్యులు చేయు కర్మను, లోకులందరు ఆచరింతురు
రాజు ఎటుల నడచునటుల పౌరులుందురు పార్థ వినుము
22 మూడు లోకములందు నేను చేయదగిన కర్మలేమి
ఐన నేను చేయుచుంటి, కర్మ "సంధి" చక్రమొంది
23 నేను కర్మను ఆలసించి, చేయ ప్రజలు నన్నుచూసి
అనుసరింతురు పాదపథమ, కర్మమార్గప్రకర్త నేనుగ

15 కర్మ జననము వే మందున, వేద జననము
బ్రహ్మ మందు
వేద సర్వము యజ్ఞమందున,
బ్రహ్మ యాపగ నిలచి యున్నది!
16 ఇట్టి జగత్ చక్రరాజము, వీడి నడిచెడు వాడు పాపగ
ధూర్తుడౌచు వ్యర్ధ జీవిగ బ్రతుకు చుండుట
పార్ధ! గాంచుము
17 ఆత్మయందే నిలిచి వెలుగు ఆత్మయందే తృప్తినొందు
ఆత్మయందే తుష్టి నొందు వ్యక్తి పొందెడు కర్మలేదు
18 అట్టివాడి లోకమందున చేయదగిన కర్మలేదు
కర్మచేసిన, చేయకుండిన హానియన్నది యెరుగడాతడు
19 కనుక ఫల మును విడినీవు కర్మచేయుము పురుష శ్రేష్ఠా
"ఈశ్వరార్పణ" యనుచు చేసెడు కర్మ యందునే
ముక్తి కలదు!
20 జనక భూపతి మొదలు జ్ఞానులు కర్మ చేతనే
ముక్తినొందిరి
"కర్మచేయుట లోకక్షేమము" అనుచు కర్మను
నీవు చేయుము
21 శ్రేష్ఠవర్యులు చేయు కర్మను, లోకులందరు ఆచరింతురు
రాజు లెటుల వర్తిల్లె నటుల పౌరులుందురు పార్థ వినుము
22 మూడు లోకము లందు నేను చేయదగిన కర్మలేమి
ఐన నేను చేయుచుంటిని, కర్మ "సంధి" చక్ర మొంది
23 నేను కర్మను ఆలసించి, చేయ ప్రజలు నన్నుచూసి
అనుసరింతురు వాదపథమ, కర్మ మార్గప్రవర్తి నేనుగ

వారు కర్మ బంధ మెరుగక, సుఖము గొందట
జగతి మెరుగు
౩౨ నాదు మతమున ఈసుకొంది, కర్మ సలుపని
బుద్ధి హీనులు
నష్ట రూపులు, భ్రష్ట మూర్తులు, నాశ మొందెడి
జ్ఞాన హీనులు!
౩౩ జన్మ జన్మల కర్మ ధర్మము వీడి నడచుట జ్ఞానికైనను
వీలు పడదు వినుము పార్థా, దేహధారుల గతియెఅంత
34 ఇంద్రియంబులు విషయవాసన,
రాగ ద్వేషము లనక నీవు
వీడి వాటిని నడువు మంచుకు జ్ఞాని కివియె శత్రువులిలను
35 హీన మైనను నీదు ధర్మము, శ్రేష్ఠ మనుచు
చేయు మర్జున,
గొప్పదైనను పరుల ధర్మము, నరకమనుచు వీడుపార్థా!
36 తనకు తెలియని కొన్ని పనుల, ఎటులచేయునో మనిషి
భువిన
అటులచేయుడు శక్తి ఏమి తెలియచేయుము కృష్ణ నీవు!!
37 రజోగుణపు రూపుకామము, కోర్కెతీరక క్రోధమౌను
తనివితీరని పాపరూపపు, కామమిక్కడ శత్రువైనది
38 పొగనగప్పిన నిప్పయనగ, మకలినిండిన యద్దమనగ!
మావి నిండిన గర్భమనగ, కామమందున జ్ఞానముండె!
9 నిత్యశత్రువు జ్ఞానికనగ, దుర్లభమౌ సాధననగా
తృప్తి తెలియని కామమందున, జ్ఞానమున్నది
వినుము పార్థ!

40 ఇంద్రియాములు మనసుబుద్ధి, కామదేవత కేంద్రమౌచు
జ్ఞానదేవత కళ్ళుగప్ప మోహయాత్రిగ నిలిపె జీవిని!
41 ఇంద్రియాముల నదిమిపెట్టి దుష్టకామము వీడి ఆత్మ
వెలుగగురువునైన శాస్త్రము, స్వీకరించెడు శ్రద్ధ నొందుము
42 ఇంద్రియంబులు గొప్పవనగా, వానికంటె మనసు గొప్పది
మనసుకన్నా బుద్ధిగొప్పది, బుద్ధికన్నా ఆత్మగొప్పది!
43 "బుద్ధి కన్నా ఆత్మగొప్పది" యనెడు, ఆత్మారాము నెఱుగ
ఆత్మనాత్మనే సంగపరచి, దుష్టకామము వీడినడువుము

○ ○ ○

"కర్మయోగ" మనెడు దీనిని సంజయుండు తెలుప విభునకు
రామకృష్ణుడు తెనుగుచేసె, సకలబుధులు చదువుకొనగ

4 జ్ఞాన యోగము

1 శాశ్వతమ్మగు జ్ఞానయోగము, మున్ను సూర్యకు చెప్పయుంట
సూర్యుడే మో చెప్పమనువుకు, ఇక్ష్వాకుడొందెను మనువువద్ద

2 సాంప్రదాయ రీతియోగ ము రాజ ఋషులు తెల్సు
కొనిరి
నేటియుగమున నాశమొందెననుచు చప్పనాగే కృష్ణుడు!
3 అట్టియోగం బిపుడు నీకు, భక్తుడవగ మిత్రుడవగ
చెప్పుచుంటిని వినుము పార్థా శ్రేష్ఠధర్మంబనెడు దీనిని!
4 నీదు జన్మమిపుడు కృష్ణా, సూర్యుడేమో ఎపుడో పుట్టె
అట్టి విద్యను నీవు సూర్యుని కెట్లు తెల్పితివనగ
పార్థుడు
5 నీకు నాకు వేలజన్మలు జరిగిపోయెను కుంతిపుత్రా
అట్టి జన్మలు నాకు తెలియు నీవు తెలియనేరవయ్యా!
6 సర్వబ్రహ్మము నావరించెదు, నాకు పుట్టుక లేదు
వినుము
మాయయందే పుట్టి నేను, మాయయందేలయము
నొందెద!
7 ధర్మనిరతికి హానికల్గిన పుట్టుచుందు ను నాకు నేను
అధర్మచింతన పారద్రోలి, ధర్మరూపు నిలతు శాంతి!
8 సాధుమూర్తుల రక్షచేయ, దుష్టబుద్ధుల శిక్షచూడ
అవతరింతును అవనియందు, యుగయుగంబుల
ధర్మరూపుగ
9 నాదురూపము, నాదుజన్మము, సాధురక్షణ కర్మ
యోగము
తెలుసుకొనిన వాని కవనిన, జన్మమున్నది లేదు పార్థ!
10 క్రోధరాగ భయ ములన్ని వదలవేయ బ్రహ్మవేత్తలు
జ్ఞానమొందీ ముక్తిధామము పొందినారు నాదుసేవల

11 ఎట్టి ఫల ముపొంద నన్ను సేవచేతురో యట్టిఫలము
ఇత్తునయ్యా నాదుమార్గ ము అనుసరించేడు
పుణ్యజనులకు

12 కర్మఫలము నొంద మనుజులు దేవతాదుల సేవచేసి
శీఘ్రముగతిన ఇష్టసిద్ధి, ఇలను పొందుచునుంటి రర్జున!
13 గుణముబట్టి వర్ణమనుచు, నాల్గువిధ ములు సృష్టిచేసితి
మాయలోబడనుండు నన్ను, మహామాయగ తెలుసు
కొనుము

14 కర్మలంటని, ఫల ముకోరని నన్ను తెలుసుకొనెడు
వారలు

కర్మబంధము లంటబోని, మహాజ్ఞానిగ భువిన వెలుగు
15 ఇట్టి కర్మలేచేసి భువిన, ముక్తి నొందిరి నీదు పూర్వులు
అటులే నీవు కర్మచేయుచు, నీదు పూర్వుల దారి
నడువుము

16 అకర్మ, కర్మ తెలియకెందరో, బుద్ధిమంతులు కలత
చెందిరి

అట్టి దానిని గూర్చి చెప్పెద, అప్రమత్తుడ వౌచు
వినుమా!

17 చేయదగిన కర్మవిచారము, విడువదగ్గ కర్మవిషయము
ఊరకుండెడు కర్మవిషయ ము, కర్మతత్వము తెలియ
కష్టము

8 దేహయాత్రాకర్మయందు లీనమవక కర్మచేయుచు
కర్మయందున చిక్కుపడక, కర్మచేయును వాడు మునుడు
19 సర్వకర్మల కోర్కెలన్ని సంకల్పమొందక విడచువాడు

జ్ఞానాగ్నియందున కర్మలన్ని దగ్ధపరిచెడు బుద్ధిమంతుడు

20 కర్మఫలము కోరకుండా, కామ్యమెరుగని నిత్యతృప్తుడు
కర్మయందున నిలచి కూడ, కర్మచేసియు, చేయనట్టులే!

21 చిత్తమందున చింతలేక, కామ్యమందున కాంక్షలేక
దేహమందున భ్రాంతిలేక, కర్మచేసియు పాపమొందడు!

22 ద్వంద్వమెరుగడు, ఈసునొందడు, సమత బుద్ధిన సిద్ధపురుషుడు
దొరికినంతనే తృప్తి పొందెడు బంధమెరుగని బుద్ధిమంతుడు

23 నిరాసక్తుడు జ్ఞానవంతుడు ముక్తి కోరెడు ధీవిత్తుడు
యజ్ఞకర్మలు చేయువాని, సర్వకర్మలు నాశమగును

24 హవిసు బ్రహ్మము, అగ్ని బ్రహ్మము సర్వఅర్పణ హుతము బ్రహ్మము
సకల కర్మము బ్రహ్మమైన, బ్రహ్మకర్మము బ్రహ్మమే కదా!

25 కర్మయోగ శ్రేష్ఠవర్యులు, దేవప్రీతికి చేయు యజ్ఞము
జ్ఞానయోగులు బ్రహ్మ యగ్నిన, హుతము చేతురు ఆత్మనాత్మన

26 శ్రవణ మనముల నిగ్రహించి, సంయమాగ్నిన హుతము చేతురు
అటులే శబ్దవిషయములను కొందరగ్నిన మాడ్చివేతురు

27 "ఆత్మనిగ్రహ" మనెడు అగ్నిన సర్వకర్మలు సర్వచేష్టలు
ఇంద్రియంబులు వాటి చేష్టలు, "జ్ఞాన" అగ్నిన హుతము చేతురు

28 ద్రవ్యయజ్ఞము, తపోయజ్ఞము, ధ్యానయజ్ఞము యోగ యజ్ఞము
వేదశాస్త్ర యజ్ఞమనుచు, బుధులు చేతురు వివిధ వ్రతములు
29 అపానమునందున ప్రాణహోమము, ప్రాణమందు నపాన హోమము
ప్రాణాపానగమన గతిని, ప్రాణాయామము సల్పుచుందురు
30 నియతాహారులు ప్రాణవాయువు, దానినందే హోమము చేతురు
యజ్ఞహోమము సల్పువారలు పాపకర్మలు విడినడుతురు
31 యజ్ఞశేష ఫలము గ్రోల, సనాతనుండౌ బ్రహ్మ గోరుకును
యజ్ఞకర్మను వీడ అర్జున, ఇహము లేని పరము ఎక్కడ?
32 వివిధరూపముల యజ్ఞవిధులు, వేదముఖమున పుట్టియున్నవి
క్షితిపవంశజ వీటినెల్ల, కాయవాచిక హృదిజ మెరుగుము
33 ద్రవ్యయజ్ఞము కంటె జ్ఞానయజ్ఞమెంతో శ్రేష్ఠ మర్జున!
బంధమొసగని కర్మల జ్ఞానమందున ఇమిడియున్నవి
34 జ్ఞానమెరిగిన తత్త్వమూర్తులు, సర్వవేళల కరుణ జూతురు
అట్టిజ్ఞానుల సేవచేసి మసలిమసలి జ్ఞానమొందుము
35 సృష్టియందలి వస్తుజ్ఞానము మోహభ్రాంతి కూల్చినట్టి

జ్ఞానమంతేయు పరబ్రహ్మము, బ్రహ్మమందున కలదు
పార్థా!

36 పాపరూపుం కన్నపాప ం, చేయువాడవు ఐనకూడా
పాపమొందిపు జ్ఞానమొందిన, దాటగలవా జ్ఞాన తెప్పన!

37 ప్రజ్వరిల్లెడు అగ్ని ఎటుల, బుగ్గిచేయునో సమిధనటుల
“జ్ఞాన” అగ్ని కర్మలన్నిట, బూడిచేయును వినుము
పార్థా!

38 జ్ఞానమంత పవిత్రమైనది లో మందున లేదు అర్జున
కర్మ జ్ఞానయోగ ఫలముల, ఆత్మయందే పొందు
మనఘా!

39 శ్రద్ధకల్గిన బుద్ధిమంతుడు, వీడి విషయ వాసనాదుల
జ్ఞానమార్గమునందు పోయిన, ముక్తి శాంతుల
పొందగలడు

40 ఆత్మ ఎరుగని సంశయాత్ముడు, గురుని మాటలు వినని
మనుజుడు
‘సుఖ ము యన్నది ఎరుగడిలను —“పరము” యనెడు
మాటలేల?

41 సన్యసించి కోర్కెలన్నె యోగబుద్ధిన జ్ఞానమొందీ
ఆత్మనెఱిగిన బుద్ధిమంతుని, కర్మబంధము లెన్నడంటవు!

42 కనుక అర్జున జ్ఞానశక్తిన, అజ్ఞాన మంతేయు చీల్చి
వేయు ము
యోగబుద్ధిన కర్మచేయు ం, సమతబుద్ధిన ముందు
నడుపుము

o o o

అనుచు తెల్పెను "జ్ఞానయోగము" పార్ధవరునకు
కృష్ణదేవుడు
దానినెల్ల వినుతిచేయ వినెను కౌరవరాజ శ్రేష్ఠుడు
అట్టిదానిని తెల్గుచేసెను రామకృష్ణుడు కర్మయోగ
భక్తవరులు పొంది మొంద, భువినమిగుల శ్రేయమొందగ!

5 కర్మసన్యాసం

1 కర్మయనుచు, యోగమనుచు, చెప్పుచుంటివి
నీవు నాకు
అందు ఉత్తమమైన దేదో తెలుపుమనుచు
అడిగె పార్ధుడు!
2 "ఫలత్యాగము - అనుష్ఠాన" మనెడు కర్మలు
ముక్తి నొసగు
రెంటిలోన అనుష్ఠానము గొప్పదనుచు తెల్పెకృష్ణుడు!
3 రాగ ద్వేష ద్వంద్వ మెరుగని, ద్వేషకాంక్షలు లేనివాడు
బంధ మెరుగని యోగమూర్తిగ, భువిన వెల్గును
పార్ధ వినుము!
4 మూర్ఖులేమో సాంఖ్యయోగము, వివిధ ఫలముల
నొసగు నందురు
బుద్ధిమంతులు అటుల తెలుపరు, రెంటి ఫలములు
ఒకటి గనుక

5 జ్ఞానులే విధి మోక్ష మొందో, యోగులా విధి
ముక్తి నొందు
సాంఖ్య, యోగము లొకే రీతిగ చూచువాడే
ధన్యు డిలను!
6 అనుష్ఠానము చేయకుండా, సన్యసించగ సాధ్యపడదు
శీఘ్రగతిన యోగమూర్త్యా మాని బ్రహ్మము
పొందు పార్థా!
7 యోగ యుక్తుడు, విశుద్ధాత్ముడు, ఇంద్రియంబుల
గెల్చు దేహుడు
సర్వ భూత ఆత్మ తానుగా, తెలిసి కర్మకు కట్టుబడడు!
8 ఆత్మ తత్వము నెఱుగు మూర్తులు కనుచు
వినుచు తినుచు తిరుగుచు
నిద్ర నడకా సర్వవేళల, కర్మచేతురు కర్త గాక!
9 మాటలందున పనుల యందున,
నిద్రయందున కూడ తెలివిగ
ఇంద్రియంబులు వాటి చేష్టలు, చేయుచున్నవి
యనుచు తలతురు!
10 బ్రహ్మమందున ఆత్మ నిల్పి, ఫలము బ్రహ్మకే
నొసగు వాడు
పద్మ పత్ర జలము రీతి, పాప పుంజము బారిపడడు
11 శ్రేష్ఠ వరులా కర్మమూర్తులు, ఇంద్రియంబుల
మమత వీడి
దేహ హృదయ బుద్ధితోడ, చిత్త శుద్ధికి కర్మచేతురు!
12 నిశ్చయాత్ముడు నిష్ఠతోడ, కర్మ చేసి ముక్తి నొందును

నియమ నిష్ఠలు లేనివాడు, కామ్య కర్మ
"బంధీ" యగును!

13 సర్వ కర్మల వదలి జ్ఞాని, యింద్రియమ్ము నిగ్రహించి
నవ ద్వార పురమునందు, సర్వ సుఖములనొందు పార్థ!

14 లోక మందున దైవ మెప్పుడు, "కర్త-కర్మల"
సృష్టి చేయడు

సృష్టి యందలి మాయలోబడి ధర్మమా విధి
నడచు చున్నది!

15 ఎవని పాపము, పుణ్య ధనము, దేవు డెన్నడు
తీసుకోనడు

అజ్ఞాన మా విధి, జ్ఞాన నెల్లను, మోసగించి
భ్రాంతినుంచు!

16 ఆత్మ జ్ఞానము ఎటుల యజ్ఞానమ్ము నాశము
చేయు నటుల

తేజ రూప సూర్యకాంతి, ఈశ్వరార్థము నెరుకపరచు!

17 బ్రహ్మ యందున మదిని నిల్పి, పరబ్రహ్మము
తాను యనుచు

బ్రహ్మ జ్ఞాన నిష్ఠనొందిన, జ్ఞాన మూర్తులు
దేహ మొందరు!

18 "విద్య వినయము" కల్గు బ్రాహ్మణు, డావు ఏనుగ
శునక మాదుల

సమక్ దృష్టిన చూచువారల జ్ఞానులనుచు
బుధులు యందురు!

19 సమత చూపులు సమ స్వభావులు గను జన్మ
లె వారై
ద్వేష మెరుగని బ్రహ్మ రీతి బ్రహ్మ మందున
లయము నొందు!
20 ఇష్టమనుచు సంతసించక, కష్టమనుచు బాధ నొందక
సంశయమ్ము లేని బుద్ధిని, మోహ మొందక
బ్రహ్మ నొందు
21 బాహ్య విషయములం దాసక్తి లేక, ఆత్మయందు
సుఖము పొందెడు
ఆత్మ యోగి నాశ రహిత శాంతినెంతో పొందుచుండె!
22 విషయ వాసన లందు పుట్టిన భోగ జాలములన్ని పార్థ
దుఃఖ హేతువు లగుట గాంచి, జ్ఞాని మోహము
నొందకుండె!
23 దేహ యాత్రల ముగియకుండా, కామ క్రోధ
రాగ జలధిని
అదిమి పెట్టెడు వాడు ధన్యుడు అతడె యోగి
సౌఖ్య వంతుడు!
24 ఆత్మయందే సౌఖ్య మొందుచు ఆత్మయందే
క్రీడ సల్పుచు
ఆత్మ యందే వెలుగు యోగి,
బ్రహ్మ రూపుడు సన్నిష్ఠుడు!
25 శంకరహితులు పాపదూరులు, సర్వభూతా రాతులు
పార్థా

ఆత్మయోగులు కనుక వారలు, మోక్షయోగము
నొందుచుంటిరి

26 కామక్రోధములు లేని వారలు, నిశ్చలాత్ములు, బ్రహ్మ
జ్ఞానులు
యోగమూర్తులు నైన వారికి, బ్రహ్మానందము కలదు
పార్థా!

27 బాహ్యశబ్దవిషయములను లన్ని వెలుపలనుంచి పార్థ
భ్రూవున దృష్టితో ప్రాణాపాన, వాయువాదుల నాస
కిందున

28 ఇంద్రియాదుల మనోబుద్ధితో నిగ్రహించెడు
యోగమూర్తి
వీడి ఇచ్ఛాభయము క్రోధము ముక్తుడౌను తరచి
చూడ!

29 యజ్ఞకర్త, భోక్తననుచు, సర్వలోక ప్రభుడననుచు
సకల ప్రాణహితుడననుచు, తెలియునరుడు శాంతిపొందు

○ ○ ○

ఇవ్విధంబున వాసుదేవుడు "సన్యాస" యోగ
మంతయు
తెలిపె పార్థున కనుచు దీనిని, సంజయుండు తెలుప
విభునికి
దానినెల్ల తెలుగుచేసే లేటలలుగున రామకృష్ణుగు
భక్తజనులు భజనచేయుచు వాసుదేవుని కృపను
పొందగ

6 ఆత్మ సంయమ యోగము

1 కర్మసన్యాసి యతియు యోగియు, అగ్నిహోత్రము,
కర్మచేయక
సన్యాసనగ చెల్లదయ్యా అదియే ఆత్మసంయమంబు!
2 "సన్యాసమ్మ"యనెడు దానిని తెలుసుకొనుము పార్థ నీవు
కామ్యదీక్ష పట్టుదలలు, లేని మనుజు యోగికాడు!
3 యోగశక్తి కోరువానికి, సాధనమ్ము కర్మయోగము
సర్వకర్మ నివృత్తి పొందు యోగమూర్తి శమము
నొందు
4 ఇంద్రియాదుల నదిమిపట్టి, వాటి కర్మల తగులు కొనక
ఇహఫలంబులు కోరనట్టి, అతడే యోగిగ వరలు భువిన
5 ఆత్మనణగ ద్రొక్కకీవు, ఆత్మనాత్మనే వుద్ధరింపుము
ఆత్మకాత్మే బంధువవగ, ఆత్మకాత్మే శత్రువగును
6 ఇంద్రియంబుల గెల్చినట్టి, జ్ఞానికాత్మ పరమబంధువు
ఇంద్రియాదుల గెలువనేరని, వారికాత్మ పరమశత్రువు!
7 సుఖము దుఃఖము చలియు వేడి, గౌరవాదుల
భ్రమను వీడు
జితేంద్రియుండు పరమశాంతుడు, దైవదర్శన
భాగ్యమొందు
8 జ్ఞానరూపుడు శాస్త్రకారుడు ఇంద్రియాదుల గెల్చు
ధీరుడు

కాంచనమ్మున మట్టినొకటిగ యోగమూర్తి చూచు
నెపుడు!

9 హితుడు శత్రువు బంధుజనుల, సాధుమూర్తుల పాప
మూర్తుల
ద్వేషమెరుగని సమతబుద్ధిన చూచు పార్థా! సుహృ
దుండు!

10 ఏకాంతమందున ఇంద్రియమ్ముల నిగ్రహించీ యోగ,
ధ్యానము
సలుపువారలు చింతిలన్నీ విడచి సాధన చేయవలెను

11 అంత ఎత్తు పల్లమవని శుభ్రమైన దర్భపరచి
లేడి చర్మము, వస్త్రమాదులు వేసి పద్మాసనము నందు

12 నిగ్రహించీ ఆత్మపార్థ, ఇంద్రియాదుల నొక్కిపట్టి
శుద్ధహృదిన వీడిచింతలు, విషయ వాసనలనుచు
తొలువక

13 శిరసు దేహము కంఠమాసుల సమముగాను నిల్పియుంచి
నాసికాగ్రపు చివరిదృష్టి, ఇతర దిక్కులు చూడకుండా

14 భయము వీడి శాంతమొంది, బ్రహ్మచర్య వ్రతనొంది
నన్నే చూచుచు నన్ను తలచుచు, నన్ను కోరి తపము
సల్పు

15 ఆత్మతృప్తి పొంది మనుజుడు, మనసు నిరతము స్మరణ
చేయుచు
మోక్షశాంతులు, నన్ను పొందుచు, యోగిరాజై వరలు
చుండె!

16 తిండితినక నుండువానికి, అతిగతినెడు తిండిపోతుకు
నిద్ర మొద్దుకు, నిద్రలేమికి, ఈ యోగమసలు లభ్యమవదు

17 మితాహారము తీసుకొనుచు, నిత్యకర్మలు, తగిన నిద్ర
కల్గి కాలము గడుపువానికి, యోగసిద్ధి కల్గు పార్థా!

18 కోర్కెవీడిన నియతచిత్తము, ఆత్మయందే నిలచియుండ
విషయవాసనలన్ని వెలు , యోగియుక్తుండౌను మనిజుండు

19 ఆత్మసంయమయోగ మొందు, యోగినిశ్చల నియతస్థితిని
గాలిలేని ప్రాంత దీపంబనుచు బుధులు తెలిపిరర్జున!

20 యోగమందున చిత్తమెప్పుడు శాంతి పొంది తృప్తి నొందునో
అపుడే చూచి ఆత్మనాత్మను, తృప్తితుష్టి పొందుచున్నది

21 దివ్యసుఖము' అనెడు దానిని, బుద్ధి చేతనే పొందదగును
ఆత్మ తత్వము నందుయున్న, వారె యట్టి సుఖము పొందు!

22 ఆత్మసుఖము పొంద గోరి ఇతర లాభము లిచ్ఛగించక
ఆత్మ తత్వము నందు ఎపుడు కష్టమనుచు బాధపడక!

23 దుఃఖ శమన యోగ మోగి, వియోగ యోగా
సక్తుడవక!
ఖేద మొందక దీక్షతోడ, నియతబుద్ధిన ర్ధినొందు!

24 సంకల్ప గాప కామ్యములను, విడచి మనసును
నిగ్రహించి
ఇంద్రియంబుల కట్టి పెట్టి, విషయ వాసన లదిమిపెట్టి!

25 అన్య చింతలు విడచిజీవి, ఆత్మయందే మనసునిల్పి
మెల్ల మెల్లగ ధైర్యమొందుచు ధ్యాన మార్గము
నొందవలెను!

26 స్థిరములేని చంచలాత్మ- ఎట్టి కోర్కెల
మునిగి యుండో
అట్టి కోర్కెల నిగ్రహించి జీవి ఆత్మకు వశముకావలె

27 ప్రశాంతి పొందిన శాంత హృదయుడు,
పాప మెరుగని బ్రహ్మ రూపుడు
యోగ మూర్తిగ భువిన వరలుచు, పరమ
సౌఖ్యము పొందు పార్థా

28, పాప రహిత యోగమూర్తి, ఆత్మ యోగము
పొంది అర్జున
బ్రహ్మ జ్ఞానము, బ్రహ్మ పథము సంతసమ్మ
పొందుచుండెను!

2 తనను ఆత్మగ సర్వ జపుల, సర్వ జీవుల ఆత్మతానుగా

యోగ దృష్టిన చూచువాడే యోగి భావము
పొందు మంత!

30 సర్వ సృష్టిన నన్ను చూచుచు, నాలో సర్వ సృష్టి
చూచెడు
నాకు వానికి భేదమున్నది, లేదు పార్థా! లేదు! లేదు!

31 ఏక భావము పొంది ఎవడు, సర్వ భూత స్థితుడనను
వేరు భావము లేక భజన, చేయువాడు నన్ను పొందు

32 సర్వజీవుల సుఖము దుఃఖము, తనవి యనుచు
భావ మొందుచు
బాధ పడెడు అతడు శ్రేష్ఠుడు, ఉత్తముండు!
ఉన్నతుండు!

33 "సర్వ భూత సమ దృష్టి" అని వాసుదేవా
నీవు తెల్పు
ఈ యోగమెటుల చూతు నేను " అనుచు
కుంతీ పుత్రుడడిగె!

34 క్షోభ కొల్పుచు చంచలాత్మ ఇంద్రియంబులు
ధృఢము గను
మనో నిగ్రహ మాయెగాని ఎటుల నిగ్రహ
మొందుటయ్యా!

35 సంశయ మ్మవలదు పార్థా! గ్రహము
సాధ్య పడదు
సాధనమ్మ! వైరాగ్యమ్మ, అభ్యసించి
మదిని పట్టుము!

36 నిగ్రహించక మనసు పార్థా యోగము
పొంద కష్టము
బుద్ధి ప్రాప్తి యత్నమందున నిట్టి యోగము
పొందు యనగా!

37 సాధన చేయక శ్రద్ధ గల్గియు, యోగమునందుండి
చలన మొందిన
మనో యోగము పొందక, ఎట్టి స్థితిని
పొందును కృష్ణా!

38 బ్రహ్మ జ్ఞాన మార్గమునందు, స్థిరమగు
చిత్తము లేని మనుజుడు
ఆటికి చెడిన చెదరిన మేఘము, రీతిగ నాశము
పొందడుగాదా

39 నా ఈ సంశయ భావము తొలగించ, కృష్ణా
నీ కన్న వేరెవరు లేరు
నా సందేహము తొలగించి నన్ను, కావగ
వేడెద కరుణాలవాలా!

40 ఉభయ భ్రష్టుండైన, నాశనమ్ము పొందడయ్యా
మంచి వానికి దుర్గతి యన్నది లేదు పార్థా
యనుచు కృష్ణుడు!

41 యోగ భ్రష్టుడు, పుణ్యమూర్తులు వాసముండెడు
స్వర్గమందు
పెక్కు కాలము సుఖములొంది పిదప సిరుల ఇంటపుట్టు

42 అట్లు కాని ఎడలవాడు, జ్ఞాన యోగుల ఇంటపుట్టు

ఇట్టి జన్మము పొందుటన్న, అమిత కష్టము
లోకమందున!

43 యోగివర్యుల ఇంటబుట్టి, పూర్వ జన్మపు వాసనొంది
సిద్ధిగోరకై దీక్ష బూనును, యత్నసిద్ధికి పాటుపడును!
44 పూర్వ జన్మ వాసనొందిన ఆత్మయోగి సాధకుండు
వేద కర్మలు చేయునంత పుణ్యఫలము పొందు పార్థా!
45 అమిత సాధన చేయుయోగి పాపకర్మలు వీడిపోయి
జన్మ జన్మల సిద్ధినొంది, అంత్యకాలమున బ్రహ్మనొందు!
46 తపశ్శాలురు శాస్త్రవాదులు నిత్య కర్మలు
చేయు వారల
కన్న మిన్నగ యోగి పరగు కనుక యోగివి!
కమ్ము పార్థా!
47 యోగులందరిలోన నన్ను, మదిన శ్రద్ధగ సేవచేయు
ఘనుడు యోగ శ్రేష్ఠుడనుచు, నాదు మతము
వినుము పార్థా!

o o o

కృష్ణ దేవుని "ఆత్మ సంయమ" యోగమంతయు
సంజయుండు
తెలుప కౌరవ విభుని కెల్ల, దాని తెలుగుచేసె భువిన
భక్త జనులు పాడుకొనగ "రామకృష్ణు"డు
కృష్ణ మహిమన!

7 విజ్ఞానయోగం

1 మదిని స్థిరం చేసి అర్జున, సంశయంబుల పారద్రోలి
నన్ను కర్తగ సర్వ ప్రపంచ, తెలియ చేసెదు
విధము వినుము!

2 ఎట్టి జ్ఞానము పొంద జగతిన, ఇతర జ్ఞానము లక్కరవవో
అట్టి జ్ఞానము తెలిపెదేను, వినుము పార్థా!
విడి చింతలు!

3 వేయి మంది కొక్క మనుజుడు, సిద్ధి కొరకై
నాత్ర పడును
అట్టి వారిలో ఒకడు మాత్రమే, నన్ను తెలిసి
పొంద గలడు!

4 మాయ ప్రకృతి యందు నేను, భూమి నీరు నిప్పు గాలి
మనసు బుద్ధి అహము గగనము" అనుచు
నిల్పితి అష్ట రూపుల!

5 ఇట్టి మాయ "కన్న మిన్నగ" "పరా ప్రకృతి"
యంచు కలదు
ఇదియే సకల జీవశక్తియు, సర్వలోక "రక్ష" పార్థా!
6 పరాప్రకృతి ప్రకృతాగులు, సర్వజీవుల మూలమనగ
సర్వ సృష్టికి స్రష్టనౌచు, నాశనమ్ము నేనేచేతు!
7 నన్ను మించిన దేది పార్థ! లేదు ప్రకృతి యందుచూడ
సూత్ర మందలి మణులరీతి, సృష్టి నాలో
నిబిడి యున్నది

8 జలమునందలి సారమేను సూర్య చంద్రుల
కాంతి నేను
నేనే వేదపు ప్రణవ శబ్దము, గగన నిస్వనము,
పురుష శక్తిని!
9 భూమి యందలి సుగంధమంతయు, అగ్ని యందలి
తేజ మంతయు
జీవ ప్రాణుల ప్రాణ సర్వము, తపస్వాలుర
తపము నేను!
10 బుద్ధిమంతుల బుద్ధి నేను, తేజోవంతుల తేజమేను
సకల ప్రాణుల నిత్యమైన జన్మ కారణ మేను పార్థా!
11 ధైర్య వంతుల యందు నున్న, ఆశ పాశము
లేని బలమై
సకల ధర్మ గ్లానికాని, కాయ మేనుగ తెలియు పార్థా!
12 సత్వ రాజస తమో గుణములు, నేనే సృష్టిచేస్తి పార్థ!
నాకు లోబడి గుణము లున్నవి, నేను వాటియందు లేను,
13 మూడు గుణముల మోహ మొందుచు, జగతి
భ్రాంతిని మగ్గు చున్నది
నాకె మెరుగని ప్రభుడనైన, నాదు ఫునికిని
మరచు చున్నది!
14 ఈశ్వరాత్మక నిట్టి మాయ, దాట శక్యము కాదునేరికి,
నన్ను శరణము నొచ్చు వారికే ఇట్టి మాయను
దాట శక్యము!
15 పాప హతులు, మూఢ మూర్తులు, మాయకమ్మిన
నీచ మనుజులు

జ్ఞాన హీనులు అసుర మూర్ఖులు, నన్ను శరణము
పొంద లేరు!

16 ఆపదందున నున్నవారలు, యాత్మార్థము
నెఱుగు వారలు
ధనము, జ్ఞానము కోరు వారలు! నన్ను కోరి
సేవ చేతురు!

17 నలుగు రందున నిత్య యోగియు, సిద్ధ భక్తి
జ్ఞాని శ్రేష్ఠుడు
అట్టి భక్తుడే నాకు ప్రియుడు, నేను వానికి
మిగుల ప్రియుడ!

18 భక్తులందరు శ్రేష్ఠులైనను, జ్ఞాని మాత్రము
మిగుల శ్రేష్ఠుడు
నేనే ఆత్మగ నన్ను నమ్మిన, జ్ఞాని నన్ను
మించి ఎరుగును!

19 వేల జన్మల పుణ్యఫలమున "వాసుదేవుడే
సర్వ జగతిగ"
జ్ఞాని నన్ను తెలిసి గాదు అట్టి జ్ఞానే నాదుయుక్తి

20 కామ్య కాంక్షల కామమునగను, మనుజులిలలో
నట్టి దేవ్యుల
పూజ చేసి ... ము, అట్టి దేవ్యుల
చెరు చుంటిరి!

21 ఏ మనుజు కామ్యము కోరుచు మునుపు ఏయే దేవత
ప్రార్థన సల్పునో

ఆయా శ్రద్ధ స్థిరమగు శక్తిని, ఒసగెద నేనని
విమోహనుయ్ పార్థా!
22 శ్రద్ధతో ఆయా వేల్పుల పూజ, సల్పిన మనుజుడు
ఆవిధి కామ్యము
ఫలములను పొందుచు సంతోషించును, ఆవిధే ఆతని
కాతును నేను!
23 వేల్పుల పూజలు నొసగును ఎపుడు, నాశరూపమౌ
స్వల్ప ఫలములు
నన్ను కొలిచెడు వారలు పార్థా! నాశన మెరుగని
నా పథమొందు!
24 అవ్యక్తుడనగు పరమాత్మమమౌ, నాపథ భాగ్యము
శక్తియు నెరుగక
రూపు నొందిన జీవుని రీతి, బుద్ధి హీనులు
తలుతురు పార్థా
25 త్రిగుణాత్మక ఘనమాయన నున్న నన్ను తెలియగ
తరమే నేరికి?
జనన నాశము నెరుగని నన్ను, నుగొన లేక లోకము
కృంగె!
26 నిన్న—నేడు రేపుకూర్చిన, జీవజాతకమంత తెలియు
నన్ను తెలియ తరము కాని, వింత తత్వపు నాది పార్థా
27 జన్మతోడనే రాగ ద్వేష, సుఖము దుఃఖము ఇష్టా ఇష్టము
ద్వంద్వ భావము కల్గుచుండె, మోహమందున మునుగుచు
చుండె!
28 పుణ్యకర్మలు చేయు జనుల, పాపమంతయు క్షీణమవగ

ద్వంద్వభావము విడిమోహము నిశ్చలాత్మన నన్ను
పొందు!

29 జరామరణ విముక్తిని పొందఁ నన్ను, ఆశ్రయించెడు బుద్ధిమంతులు
బ్రహ్మమును ఆత్మశక్తియు, సకలకర్మల నెఱుగు
చుంటి

30 ఆధి భూతము, ఆధి దైవము, ఆధి యజ్ఞము నేనే
యనుచు
అంత్యమందున నిగ్రహమున మనుజులెఱిగి
ధన్యులౌదురు

ం ం ం

అనుచు తెలుప "విజ్ఞాన యోగము" అర్జునకు
శ్రీకృష్ణదేవుడు
అట్టిదానిని సంజయుండు తెలుప కౌరవరాజ్య విభునకు
దానినెల్ల తెలుప నంచు వ్రాసె రామకృష్ణు డిలలో
కీర్తిలాభము గోరక లోని హృదిని నిత్యస్మరణ చేయుచు

8 అక్షరపరబ్రహ్మయోగం

1 అధ్యాత్మమేమి బ్రహ్మమేది కర్మమేమి
కృష్ణ తెలుపుము
"ఆధిభూతము, ఆధిదైవ మనగ నేమొ సుంత
తెల్పు

2 "అధి యజ్ఞము" అనగనేమి? దానినెటుల చేయుటయ్యా
అంత్యమందున నిశ్చయాత్మము ఎటుల నిన్ను తెలియ
గలరు!
3 నాశమెరుగని పరబ్రహ్మ ఆధ్యాత్మికం బనిరకు పార్థా
భూత భావము ననుసరించి నలుపు యజ్ఞము
కర్మయౌను
4 నాశనమ్మా దేహధారుల నిలచియున్న దేఆధి భూతము
సూర్యాదుల గతుల నలుపు పరబ్రహ్మమే ఆధిదైవము
దేహమందున ఆత్మరూపున నిలచియున్న నన్ను పార్థా
ఆధి యజ్ఞము యనుచు తెలియుము, సర్వకర్మల కేను
కర్తను!
5 మరణకాలమునందు నన్ను స్మరణచేసి విడు దేహము
అట్టివారలు నన్ను చేరుట, నిక్కమనుచు ఎరుగు పార్థా
6 మరణకాలము నందు అర్జున, ఎట్టి భావన చేయుచుండో
అట్టి భావన, అట్టి భావము, వ్యక్తి పొందుట నుంత
ఎఱుగుము
7 కనుక సర్వవేళలందు నన్ను స్మరణచేయు చుండి
సర్వకర్మలు నోసగినాకు, పోరునల్పుము పార్థ నీవు!
8 ఇతర విషయములందు మదిన కొంచెమైనను నిలుపకుండ
దివ్యపురుషుని గూర్చి సాధన, చేయవలెను
ఉత్తమత్వము!
9 నిశ్చయాత్మన చిత్తమంతా "ప్రభువు"న నిల్పిన
మనుజవర్యుడు

దివ్యరూపుడు, సర్వవ్యాపుడు, సూర్యతేజోసమ ప్రభుడు!

10 ప్రాణకాలమునందు ఆతడు, చక్రవర్తుల శివుని కొసగి
సర్వజీవుల దేవదేవుని గాంచి ముక్తిని పొందు పార్థా!

11 "అక్షర" మని వేదవేత్తలు, ద్వంద్వమెరుగని బ్రహ్మనిష్ఠన!
యతులుపొందెడు దివ్యయోగము తెల్పుచుంటిని వినుము అర్జున!

12 ఇంద్రియాదుల సర్వమెవడు, విషయ వాసనలందు నిల్పక
యోగశక్తిన "మూర్ధ్న" మందే, మనసు నిల్పెడు వాడు యోగి!

13 "ఓం" అనుచు పరబ్రహ్మము, గూర్చి స్మరణము చేయు వ్యక్తి
వీడిదేహము నన్నుపొందు, అట్టిమోక్షమే శ్రేష్ఠమిలను

14 ఇతర విషయములందు చిత్తము, నిలుపకుండా స్మరణ చేసెడు
దివ్యయోగికి నేను వశ్యుడ, అట్టి భక్తుడే నన్నుపొందు!

15 పరమ పథమును పొందు దివ్యులు, శోకమన్నది చేరనీయరు
జన్మయన్నది లేదు వానికి, నన్నుపొందిన దివ్యశక్తిన

16 బ్రహ్మలోకము వరకువెళ్ళి, మరల జన్మము పొందినట్టి
వారునన్ను స్మరణచేయ, మరల జన్మము పొందరయ్యా!"

17 బ్రహ్మదేవుని పగటికాలము, "వేయి యుగములు" యనుచు వినుము
రాత్రికూడా అంతే కావున, కాల రిమితి ఎఱిగి చనుము
18 పగటి యందున జననమొందిన వ్యక్తులు రాత్రి యందు
నాశనమ్ము పొందు పార్థా! ఇదిగో "చిత్ర సృష్టి" మాయ
19 సర్వభూతము లెల్ల పగలు పుట్టుచున్నవి
అటులే జనన, మరణ మర్మున, కాలమీ తి నాచు చున్నది
20 బ్రహ్మకన్న ముందు చెప్పెదు, పరబ్రహ్మము చాలా గొప్పది
సర్వభూతకోటి పుట్టిన, పరబ్రహ్మము గిట్టడయ్యా!
21, నాశమెరుగని వ్యూహ౦ వని ఉపమత్త్వమా దివ్యంధను
అట్టిగానిని పొందిజన్మము, మరల పొందవు పరమ పథమున
22 సర్వజీవకోటులన్ని, సర్వసృష్టియు ఎవనియందు
కలదో అట్టి పరమపురుషుడు భక్తిచేతనే పట్టుబడును!
23 ఎట్టివేళ యోగివర్యులు మరణమొందిన పరమపథము,
పునర్జన్మ పొందరట్టి, విషయమంతయు వినుము పార్థా!
24 అగ్నిజ్యోతి పగటిపూట, శుక్ల పక్ష ఉత్తరాయణ
కాలమందు మరణమొందు, వారు బ్రహ్మను పొందురయ్యా!

25 ధూమరాత్రి కృష్ణపక్ష దక్షిణాయణ కాలమందు
మార్గమొందెడు వాడు చంద్రలోకమునంది జన్మమెత్తును
26 జగతియందున నిత్యమైనవి శుక్ల కృష్ణపక్షగతులే
జన్మమీయని దొకటయైన జన్మనొసగు నొకట పార్థా!
27 వీటి మార్గము నెఱుగు యోగి, మోహభ్రాంతుల
మునుగడయ్యా
కాన అర్జున! యోగబుద్ధిని సర్వవేళల యోగివవుము
28 వేదయజ్ఞ తపము దానము నొసగు ఫలముల
భ్రాంతి నొందక
శ్రేష్ఠమైన ప్రథమఫలమౌ పరమపథమును
పొందుమర్జున!

o o o

ఉపనిషత్తులు బ్రహ్మవిద్యయు మిళితయోగ శాస్త్రమౌ
"అక్షరా" పరబ్రహ్మయోగమిది-రామకృష్ణుడు
తెలుగుచేసె!

9 రాజ విద్యా రాజ గుహ్య యోగము

1 ఎట్టి జ్ఞానము ఎరిగినందు దుఃఖమంతయు తొలగిపోవునో
అట్టి దానిని చెప్పుచుంటిని వినుము యనెను కృష్ణ
దేవుడు!
2 "రాజవిద్యా రాజగుహ్యము" శ్రేష్ఠమైనది, తెలియ
తగినది

స్వానుభవము కల్గుదానిని తెల్పుచుంటిని వినుము
పార్థా!

3 శ్రేష్ఠమైన దీన్ని ప్రజలు శ్రద్ధలేక, తెలుసుకొనక
నన్ను చేరక జననములను, పంద్రియంచున
ప్రసుక్కుచుండె!

4 తెలియనెంచని నాదుశక్తిని సర్వసృష్టి నాగుచున్నది
భూతకోటులు సర్వమర్జున, నన్ను చుట్టే నిలచియున్నవి

5 భూతజాతులు నన్ను నిల్పవు, నాలో లేవు భూత
కోటులు
భూతసృష్టి నేనుచేతు, ఐనా కాను భూతనిలయం

6 సర్వస్థలములను సంచరించెడు, వాయువెటుల గగన
మందున
నిత్యముండునో అటులే నాలో, భూతకోటులు నిలచి
యుండు!

7 జగతియందలి భూతకోటులు, నాదుమాయను కల్ప
మందున
లయము నొంద మరల వాటిని, సృష్టిచేసెద కుంతి
పుత్రా!

8 నాదుశక్తిని మాయనొందిన, అస్వతంత్ర భూతకోటుల
మరల మరల సృష్టిచేసెద, అదియే "ప్రకృతి" వినుము
పార్థా!

9 కర్మబంధములంట నిలువని, తటస్థుండను నేను కాన
కర్మలెన్నడు నన్ను అంటవు, బంధనము చేయబోవు!

10 నేనే పతిగా భూతజాతులు, ప్రకృతాది సర్వసృష్టియు

జగతియందున వెల్గుచున్నవి, 'జగత్తు' యనగా నేనే
పార్థా!

11 సర్వభూత నిలయుడను నా సృష్టి తత్త్వము నెఱగలేక
మూర్ఖదేహులు, హీనబుద్ధిని నాదుశక్తిని
ఎఱుగరారు!

12 వ్యర్థకోర్కెలు, వ్యర్థకర్మలు సల్పుచుండెడు హీన
బుద్ధులు
అసురరూప మోహమొంది, దుష్టప్రకృతి నొందు
చుంటిరి!

13 దైవీసంపద కోరు శ్రేష్ఠ కర్మయోగులు నన్ను పార్థ
గొప్పవానిగ తలపి ఎఱిగి, యోగబుద్ధుల సేవచేతురు

14 సతతకీర్తన చేయు వారలు, దృఢవ్రతులు, భక్తిపరులు,
నిశ్చలాత్మన నిత్యయోగిగ, నాదు సేవలు చేయు
చుంటిరి

15 జ్ఞానయజ్ఞము చేత కొందరు విశ్వరూపుడ నైన నన్ను
ఏకరూపుగ భిన్నమూర్తిగ, పెక్కువిధముల పూజ
చేతురు!

16 నేనే క్రతువు యజ్ఞమయ్య [illegible], ఔషధాను
హవిసు మంత్రము [illegible], [illegible] ములన్ని
నేనే!

17 జగతికంతయు [illegible], [illegible] ము, [illegible] నేను
తెలియనోపెడు [illegible] వేదము, ప్రణవ [illegible] నేనే
పార్థా!

18 జగతి యంతయు నెఱియుగతియు, సాక్షి రూపము ఈశ్వ
రుండు
ఆశ్రయమ్ము, మిత్రమండలి, నా మెరుగని బీజమేను!
19 సెగలు పొగలవేడి నేను, నిలచి కురిసే వాన నేను
అమృతమ్ము, మృత్యుదేవత, సత్తుచిత్తులు నేనే పార్థా!
20 వేదమధ్యయ నలుపువారలు, పూజచేసి సోమపాన ము
గ్రోలిస్వర్గము, పుణ్యమైన ఇంద్రభోగము లొందు
చుంటు
21 పుణ్యమంతయు సమసిపోగా, తిరిగి మానవ రూపమెత్తి
కోర్కెబట్టి రూపుదాల్చి జననమరణము లొందు
చుంటిరి!
22 ఇతర చింతలు లేక నన్ను, ఎవరు కోర్కెలు వీడి
కొలుతురో
అట్టి వారల సర్వచింతలు తీర్చు దీక్షను కల్గియుంటిని!
23 ఎవరు ఇతర దేవతాదుల, ఎట్టభక్తిన పూజ చేతురో
అటులే నన్ను వారలంగరు, పూజచేయుచుంట ఒర్జున!
24 సకల యజ్ఞభోక్త నేను, యజ్ఞపురుషుడ నేనె పార్థా!
యజ్ఞకర్తలు నన్ను తెలియక, జననమరణము లొందు
చుంటిరి!
25 దేవతాదుల పితృదేవల ఇతర భూతాల పూజ చేసెడు
వారు వారల పొందుచుండెద, నాదు భక్తులు నన్ను [illegible]!
26 పత్రమైన పుష్పమైన, ఫలమునైన జలమునైన
భక్తితోడ నొసగ నాకు, స్వీకరింతును మిగుల ప్రేమన!

27 నీవు చేసెడు సత్కర్మలు, దాన హోమ యాగకర్మ్మ
ఆచరించెడు తపస్సులు, నీవు సర్వము నాకర్పింపు
28 మంచి చెడులని విడి భయము, సర్వకర్మలు నాకు
నొసగి,
కర్మబంధము వీడెదవు, యోగయుక్తుడ వౌదువయ్యా!
29 సర్వభూత సముడనైన నాకు ఇష్టులయిష్టు లెవరు?
భక్తితోడ పూజచేసెడు నాకు వారికి లేదు భేదము
30 దురాచారుండైన నేమి ఇతర మార్గము లేవి త్రొక్కక
నాదు సేవచేయ నతడు, సాధురూపుగ నెంచబడును!
31 ధర్మరూపుడు ఆత్మధ్యాన మొంది చిత్తశాంతి నొందు
నాదుభక్తుడు నాశనమ్ము పొందడనుచు బాసచేయుమ
32 పాపయోనుల జన్మమెత్తినా, స్త్రీలు వైశ్య శూద్రు
లైనను
నిశ్చయాత్మన సేవచేయ, శ్రేష్ఠగతిని నన్ను చేరు
33 పాప బాపులు సైతమిర్థున, నాదుసేవల పుణ్యమొంద
పుణ్యరూపుల మాటలేల? భజనచేసి ముక్తినొందుము
34 మనసు నిల్పుచు, భక్తుడవుము, నాదు పూజలు సేవ
చేయుచు
ఆత్మయందున నన్ను నిల్పి, నన్ను పొందెదు
దీని నొందుము!

o o o

అను [illegible]
"రాజవిద్యారాజగుహ్య" యోగనామ నవమ [illegible]

10 విభూతి యోగము

1 నాదువాక్కులు ప్రీతిమీర, వినుము పార్థా
తెల్పుచుంటిని
నీదు హితమును కోరి తెల్పెద, నాదుతత్త్వము
మరల వినుము
2 మునిజనంబులు దేవతాదులు, నాదుశక్తిని ఎఱుగలేరు
ఖగోళంబులు, మహర్షాదుల, సర్వోత్పత్తికి నేనే కనుమ!
3 సకలలోక ఈశ్వరుండగు, నన్ను తెలిసికొనిన వారు
మనుజులందున జ్ఞానయోగ్యై, విడిపాపము ముక్తి పొందు
4 బుద్ధి జ్ఞానము అసమ్మోహత క్షమయు సత్యయు
దమ మిలన్న
సుఖము దుఃఖము కలదు లేదను, భయము
అభయ లన్ని పార్థా
5 తృప్తి, తపము కీర్తి, దానము, ఖ్యాతియయు
సమతాతృప్తి
భూతరాశుల వివిధభావ కారణమ్ము నేనే యర్జున!
6 సప్తఋషులు మనువులందరు నాదుప్రేమ
వలనే పూర్వము
నాదుమనమున జన్మనొంద, పిదప మనుజులు పుట్టినారు!
7 నాద మహిమలు యోగమంతయు నిశ్చయముగ
ఎఱిగె మనుజుడు
యోగసిద్ధిని పొందుచుండు నన్న లేదిల సంశయమ్ము!

8 జగతియంతయు నావల్లనుత్పత్తిన, కల్గెనుచు బుద్ధిమంతులు
సర్వశక్తిగ నన్ను తలచి, నాకు సేవలు చేయుచుంటిరి!
9 మనోప్రాణములన్నికూడ, నాదు రూపుగ లయముచేసి
నన్నే తలచి, మురియువారలు, పొందు నిత్య
సంతసమ్ము
10 అట్టివారల నుద్ధరింపగ, ఆత్మయందున జ్యోతియౌచు
అజ్ఞాన తిమిరము రూపుమాప, జ్ఞానజ్యోతినైతి నేను
11 ఎల్లవేళల యోగబుద్ధిన నన్ను భజనచేయు వారల
కొసగుచుంటిని నన్ను చేరెడు, యోగబుద్ధిని
వినుము పార్థా!
12 “పరబ్రహ్మ! పరంధామ, పరమపురుషా! తేజోరూపా
ఆదిదేవుడ,అజుడ వీవు, స్వప్రకాశా! అప్రమేయా!
13 నారదుండును అసిత, దేవల, వ్యాసుడాదిదివ్య ఋషులు
ఎటుల చెప్పిరో అటులే నీవు, నీమశక్తిని చెప్పుచుంటివి!
14 కృష్ణ! దేవా నీవు చెప్పిన దంత నేను సత్యమందును
నీదు రూపా, భావములను, దేవదానవులెవ్వరెరుగరు
15 సకల భూత సృష్టికర్త! జగత్పాలక, దేవదేవా!
నిమశక్తుల నీవు చెప్ప అన్యులెరుగుట తనుసృష్టిత!
16 సర్వలోకముల నిండియున్న, నీదు దివ్యమహిమలన్ని
తెలుపనీకే తరము గాను, తెలియగోరు నాకు చెప్పుము!
17 నిన్ను తెలియగోరి చేయు, ధ్యానమునములో
తలుపన రూప్య
ఎట్టిభావము పొంది నేను, నీదు సేవచేయగలను!

18 లోకరక్షక, దేవ దేవ! నీకు యోగము మహిమ గ్రోల
తనివి తీరకున్నదయ్యా! మరల చెప్పుము వాటినన్నిటి
19 వినుము యర్జున నేను తెల్పెద, అంతులేని
నాదు మహిమలు
దివ్యమైన వాటియందు, ముఖ్యమైనవి తెలుసుకొనుము
20 సకలభూత ఆత్మనేను, నానాసృష్టి మధ్యమేను
సృష్టిలయము నేనే పార్థా! ఆత్మలందున ఆత్మ నేను!
21 ఆదిత్యులందు విష్ణువగుచు, జ్యోతులందున సూర్యుడౌదు
మరుతులందు మరీచి నేను, తారలందున చంద్రుడేను
22 వేదమందున సామవేదము, దేవతాదుల ఇంద్రుడేను
ఇంద్రియమ్ముల మనసు నేను, సర్వభూతపు
"శక్తి" నేను
23 రుద్రులందున శంకరుండ యక్షరాక్షస వల్లభుండ
అష్టవసువుల అగ్నిహోత్రుడ, పర్వతమ్ముల
మేరు నేను!
24 పురోహితుల ముఖ్యమైన బృహస్పతియు నేనే పార్థా
స్కందుడనగా నేనే వినుము, సాగరుండను
నేనే అర్జున!
25 మహర్షులందున భృగువు నేను, మాటలందున
ప్రణవమేను
యజ్ఞమందున జపయజ్ఞము! హిమవన్నగము
నేనే పార్థా!
26 వృక్షమందున రావిచెట్టు, దేవఋషుల నారదుండను
చిత్రరథుడను నేనే పార్థా! సిద్ధులందు కపిలమౌని నేను!

27 అమృతంబు తోడ బుట్టిన, ఉచ్చైః శ్రవంబు
నేనే పార్థా!
గజములం దైరావతన్మ, నరులలోన నృపుడనేను!

28 ఆయుధమ్ములను వజ్రమేను, గోవు లన్నిట
కామధేనువు
మన్మధుండను నేనే యర్జున! సర్ప శ్రేష్ఠ వాసుకేను!

29, నాగులందున అనంతుండను, నీటి నొసగు
వరుణ దేవుడ!
పితృదేవుల ఆర్యముండను, శిక్ష సల్పెడు
యముడ నేను!

30 దైత్యుల ప్రహ్లాదు డేను, గణిత శాస్త్రపు
కాల మేను
మృగము లందున సింహరాజు, పక్షి గణముల
వైన తేయుడ!

31 పావనమ్మొ వాయుదేవుడ, శస్త్ర ధారుల
రామ చంద్రుడ!
చేప జాతిన మొసలి నేను, నదుల గంగా
నదియే నేను!

32 సకల సృష్టి ఆదిమధ్యము అంతమాదులు నేను పార్థా!
విద్య లన్నిట ఆత్మ విద్యయు, "వాది"లోని వాద మేను

33 అక్షరమ్ముల "అ" కార మేను, "ద్వం సమా "
మేను యర్జున
అంత మెరుగని కాలమేను, విశ్వరూప "ధాత" నేను

34 సంహారించెడు మృత్యువన్న! పుట్ట బోయెడు
జన్మ యన్న
స్త్రీల లోని, కీర్తి, సంపద, వాక్కు బుద్ధి
స్మృతియు నేను!
35 సామ మందున బృహత్సామము, గాయత్ర్యనెడు
ఛంద నేను
మార్గ శీర్ష మాసమేను, వసంతంబను
ఋతువు నేను!
36 మోస గాండ్రుల జూదమేను, తేజో రూపుల
తేజ మేను
జయము గొందెడి వారి జయము, సత్వ మూర్తుల
సత్వ మేను!
37 యాదవాదుల కృష్ణు డనగ, పాండ వాదుల
పార్థు డనగ
మునులు శ్రేష్ఠ వ్యాసు డనగ, నేనే కవుల
శుక్రు డనగ!
38 దండనంబున "దండ" మేను, నీతి పూర్వక
జయము నేను!
"మౌన" మనగా నేనే పార్థా! జ్ఞాన శ్రేష్ఠుల
జ్ఞాన మేను!
39 సకల భూతపు బీజమేను, కదలి "కదలని"
సృష్టి నేను!
సర్వలోక భూత కదలిక, నేను లేక జరుగదెన్నడు

40 అంత మెరుగని మహిమ లెన్నో కలవు పార్థా
తరచి చూడ
నాదు మహిమలు తెలియ గోరిన నీకు కొన్ని
తెలియ జపితి

41 ప్రాణికోటి సర్వమంతయు, శ్రీమకంబౌ
మహిమ కూడిన
నాదు అంశము నందునుండే, ఉద్భవించే
ననుచు తెలియుము!

42 విభూతులన్నో తెలియ చేయ, వినగ తరమా
నీకు పార్థా!
ఏక అంశము నందు జగతిన, నిల్పియుంటిని
నేను అర్జున

o o o

అనుచు తెల్ప ప్రీతి మీర, కృష్ణ దేవుడు
పాండు సుతునకు
'విభూతి యోగ" నామ మనెడు దాన్ని
తేట [illegible] ంగు
రామ కృష్ణుడు సకల జనులు భువిన [illegible]
చేయ గోరి
తెనుగు చేసె పాట తెప్పున, భ[illegible] నులు
[illegible]!

11 విశ్వరూప సందర్శన యోగము

1 నన్ను కావగ ఉత్తమోత్తమ, ఆత్మ విద్యను
తెలిప నాడవు
నీదు హితమున చిత్తమందున, శాంతి నొందితి
ననుచు పార్థుడు

2 వింటినయ్యా నీదు లీలలు, శక్తు లెన్నో కృష్ణ ! దేవా!
సర్వ భూత స్థితియునీవని, ఎరిగి ధన్యుడ నైతి దేవా!

3 పరమ పురుషా! నీవు చెప్పిన, సర్వ ధర్మము
లన్నె వినగా
దేవదేవా, నీదు దివ్య, రూప ధారణమూడ గోరితి!

4 నేను చూడగ, తరము యనగా చూపుమయ్యా
నీదు రూపము
విశ్వరూపా! నిత్యమైన, నీదు ఆత్మ
రూపు చూపుము!

5 పెక్కు రంగులు, పెక్కు రూపము, దివ్యరూపము
లెన్నో యున్న
వివిధ రూప విశ్వ రూపము, చూడ గోరిన
చూడు ముర్జున!

6 సూర్యుడాది వసువు రుద్రులు, మరుత్వాది అశ్వినులను
నీకు తెలియని అద్భుతంబౌ, పెక్కు రూపము
లిచట చూడు!

7 జగతియందున చూడకోరెదు సర్వసృష్టి యంత గాక

ఒక్క చోట న చూడు [illegible]
చూడు

8 ఎదుకన్నుల నీవు న [illegible] చూడు [illegible]
దివ్యదృష్టిని ఒసగె [illegible] ష్ణు, [illegible]
[illegible]

9 కౌరవేశ్వర! కృష్ణుడావిధి, కుంతిసుతునకు దివ్యదృష్టి
నొసగి తనదు విశ్వరూపును, చూపినదెను పం యుం
10 పెక్కు ముఖములు పెక్కు కన్నులు చూడ చిత్ర ము
అద్భుతం [illegible]
దివ్యనగల, ఆయుధమ్ముల విశ్వరూపుడు [illegible] మూడె!
11 దివ్యమాలలు దాల్చి యుండె! దివ్యగంధ ము [illegible]
[illegible]
దివ్యమైన వి [illegible] ము [illegible]
12 ఒకటంబున వేయి [illegible] ర్యులు ఒ [illegible]
[illegible]
ఒకేచోట ఒ [illegible] లు దెరప విశ్వరూపు [illegible]
13 భిన్న [illegible] లుల [illegible] యుం యు [illegible]
దెహమంమన నిలచియుంట గాం [illegible]
[illegible]
14 శిరసువంచె కరము మోడ్చ, దేహమంతయు పులకరి
విశ్వమూర్తికి నమస్కారము, చేయు చుటుల
పలెక్కు పా [illegible]
15 దేవ దేవా నీదు దేహము న [illegible]

దేవతాదుల! భూత కోటుల, ఋషుల పాముల
బ్రహ్మ సైతం

16 విశ్వరూపా, విశ్వనాథా, విభిన్న బాహు,
మోము కన్నుల
చిత్రమనగా చూచుచుంటిని, ఆది మధ్యము
అంత మెరుగక!

17 కిరీట గదల చక్రధారిని, తేజో రూపుని, విశ్వమూర్తిని
చూడ శక్యము కాని వానిని, ప్రజ్వరిల్లెడు అగ్ని సముని
సర్వ రూపుని, సూర్య రూపుని, సర్వ స్థలముల
అప్రమేయుని
చూచు చుంటిని దేవ, దేవా! నీదు దేహమునందు నేను!

18 నాశ మెరుగని, తెలియ దగిన, నిత్యమైన
బ్రహ్మ రూపుని
ఆశ్రయంబను, ధర్మ మూర్తిని, చూచు చుంటిని
పరమ పురుషా!

19 ఆది మధ్యము అంత్య మెరుగని, పెక్కు చేతుల
దివ్య మూర్తిని
సూర్య చంద్రులు కనులుగా గల, స్వప్రకాశ
స్వీయ తేజుని
ప్రజ్వరిల్లెడు అగ్ని మోముల, సర్వ సృష్టి
మూర్తి మయుని
"దేవ దేవుడ!" గాంచు చుంటిని, నీను రూపున
యనుచు పార్థుడ!

20 ఆకసంబు, భువిన నడిమి స్థలము నంతా ఆవరించి

సకల దిశల నిండియున్న చిత్రరూపుడు భయద శక్తికి
మూడు లోకము లొక్కసారి, భయము నొందుట
గాంచి నేను
చూచు చుంటిని నీదు రూపు, ఒడలు జలదరించు రీతి!
21 దేవతాదులు నిన్ను చేరగ, కొందరేమో
భయము నొందుట
మహర్ష్యాది సిద్ధ గణములు "స్వస్తి వాచక"
మొసగ నీకు
పెక్కు రీతుల వినుతి చేయుచు, స్తోత్రపాఠములప్పగించ
విశ్వ రూపా వందనమ్మో, నీకు సర్వదా వందనమ్మో!
22 ఆదిత్య రుద్రులు, వసువు సాధ్యులు విశ్వేదేవతా
అశ్విన్యాదులు
మరుత్యాది పితృ గణములు, యక్ష రాక్షససిద్ధులంతా!
గంధర్వాది గణము తోడ విశ్వ రూపా నిన్నుచూచి
సంభ్రమొందుట చూచితేను, దేవ దేవ వందనమ్మో!
23 పెక్కు ముఖములు, కనులు కోరలు, తొడలు
పాదము లెన్నో కడుపులు
భయము గొల్పెడు కోరలేమో చూచి లోకము
లన్ని కూడ
భయము నొందుట గాంచి నేను, అభయ మొసగుము
ఆది దేవ!
నా భయము తీర్చుము ఆది దేవా, అభయ
మొసగుము ఆది దేవా!
24 ఆకసమ్మో నంటి యుండి, ఎక్కురంగుల తేజరిల్లు

మహా భీర మోము తెరచి, ప్రజ్వరిల్లెడు కనులు కల్గి
భయము తోసెడు ఉగ్ర రూపు, దేవ దేవా
గాంచ నేను
అంతరాత్మ అటుపై ఒణకే! ధైర్యమున్న నా వశానే
25 కోల్పోయి ..., "కాల"
అగ్ని ఆయే
దిక్కుల తెలియకుండ, శాంతి యనునది తెలియకుండె
సుఖము తెలియని నన్ను గాంచి, దేవ దేవా! శాంతమొంది
తొల్లి రూపము చూపవయ్యా! శాంతమూర్తిగ
నిలువుమయ్యా!
26 "కురు క్షేత్రము" నందు నిలచిన, కౌరవాదులు
వారి హితులు
భీష్మ ద్రోణ కర్ణుడాది, మనదు హితులు కూడా కృష్ణా
దు కోరల అగ్ని మోమున పడిన శలభము రీతి జొరబడ
కొందరేమో కోరలందున, నల్గుచుండుట చూస్తి స్వామీ
27 నదులు సాగరమును చేరు రీతి ... రాజలోకము
ప్రజ్వరిల్లెడు నీదు మోమున "మిడుత" రీతి చేరుచుండిరి
28 ఎల్ల మిడుతలు ... నాశనము పొందేనముల
వేగముగ సర్వ ప్రాణులు, నిన్ను చేరుచుంటిరయ్యా!
29 ప్రజ్వరిల్లెడు నీదు మోమున, ప్రచండాగ్నిగ ... కాంతి
సర్వజగతిని నమిలి మ్రింగగ, సకల లోకము ... చే!
30 లోకమంతయు సంహరించ కాలరూపును దాల్చి
యుంటివి
కౌరవాదులు వారి యోధులు, యుద్ధమక్కర లేకచత్తురు!

31 ఆత్మ తత్వము తెలిపియున్న "[illegible]" [illegible]
శాస్త్రపుంను, గొప్ప పుణ్య [illegible]
[illegible]
[illegible] వాదముల [illegible]
[illegible]
32 ఎపుడో నేను భీష్మ [illegible]
చ[illegible] యుంటిని [illegible]
[illegible]
33, కృష్ణ దేవుని వాక్కు వినుచు, భయ [illegible]
దోసి లొగ్గి శిరసువంచి, వణుకుచుండి [illegible]
పలుకుచుండుట తెలిపె క[illegible] [illegible]
వ్యాసుడొసగిన దివ్య శక్తిన, దేవ దేవుని [illegible]
34 నీదు మహిమను గాంచి జగతి, [illegible]
[illegible]
దానవాదులు [illegible]
[illegible] సంఘ [illegible]
దేవా! దేవా! [illegible]
35 అనంతాత్మ! [illegible]
పరబ్రహ్మము [illegible]
36 పురాణుండ! ఆది దేవ! [illegible]
ఆ[illegible]యించిన వేదవేద్య[illegible]
నీదు శక్తిన దివ్య రూపున, [illegible]
నిండియున్నది విశ్వరూపా! [illegible]

37 యముడు వాయువు అగ్ని వరుణుడు, శాంతపరచే
చంద్రుడీవు
ప్రజాపతియూ ప్రపితామహా,మ లవందనసహస్రమ్ము!
38, సర్వరూపా, సర్వ తేజా, సర్వ జగతిన వ్యాప్త రూపా!
అంతులేని వీరవిక్రమ, వందనమ్ము! వందనమ్ము!
39 నీదు మహిమను తెలియ నేను, ఎన్నడైనను ఎప్పుడైనను
చనువుచేత కృష్ణయాదవ, మిత్రమనుచు పలువమూర్ఖిగ
నీదు భక్తుడ ననుచు దేవ, నాదు తప్పును కావవయ్యా!
శిరము మోడ్చి వేడుచుంటి కరుణ నన్ను కావుమయ్యా
40 నీవే తండ్రివి పుణ్యమూర్తివి, గురులకెల్ల పరమగురుడవు
నీకు సముడు మూడులోకము లెన్న వెదకిన కానరాడు
41 స్తవము చేయదగిన శివుడవు, నీవు యనుచు వందనమ్ము
తండ్రి బిడ్డల, హితుడు మిత్రుని, ప్రియుడు
ప్రేయసి తప్పు సైచెడు
రీతి నన్ను కావు కృష్ణా! నాదు తప్పులు సైచుమీవు
నీవే నాదు రక్షగాంచెడు, దైవమనుచు నమ్మి యుంటి!
42 అదృష్టమనగా విశ్వరూపము చూచి ధన్యుడనైతి దేవా!
మదిన దాగిన భయముదీర్చ, సౌమ్య రూపము
వేగ దాల్చుము!
43 వేయి చేతుల విశ్వరూపా, కిరీట చక్ర గదలు దాల్చిన
నాల్గుచేతుల నీదు రూపు, చూడగోరితి చూపుమయ్యా!
44 అర్జునా! భక్తుడనుచు ప్రేమ చూపిన ఇతరులెవ్వరు
గాంచలేని
దివ్యరూపము ఆత్మయోగ శక్తితోడ చూపితనుచు

45 వేద యజ్ఞ దానాదిమాది, వైదికంబౌ కర్మలన్ని
చేయువారలు చూడలేని దివ్యరూపును చూచితేను!
46 కాలరూప, విశ్వరూప, నిన్ను గాంచుచు భయము
లేదు [illegible]
తృప్తి పొందెగు ఆత్మ [illegible] పుణ్యనన్ను గాంచుటు
47 ఆత్మరూపుడు కృష్ణుడు [illegible] పూర్వ [illegible] పును దాల్చిమిగుల
భయమునొందిన పార్థుని [illegible] భయము [illegible] పును!
సంజయుండా విశ్వ [illegible], వెలిడించగ [illegible]
కృష్ణ అభయము పొందె పార్థు [illegible], ఇట్టుల [illegible]
విలుచి వేదన!
48 సౌమ్యమైన నీ మానవ [illegible], గాంచి [illegible]
[illegible]
భయమును వీడి స్వస్థ [illegible] నేను
49 నీవుచూచిన విశ్వ [illegible]
దేవతాదులు నాదు [illegible]
50 వేద యజ్ఞ, తపము దాన [illegible]
చూడసాధ్య [illegible]
51 విశ్వమయమా నన్ను [illegible],
[illegible]
దైన భక్తియె పార్థ [illegible]
52 కర్మలన్నిటి చేసి [illegible]
సమత బుద్ధిన నన్ను తలచి [illegible]!

12 భక్తి యోగం

1 నిన్నుకొందరు పూజచేయ, బ్రహ్మపూజ చేయుకొందరు
పూజసలుప అధికులెవ్వరు! అనుచు అడిగె అర్జునుండు!

2 భక్తిశ్రద్ధల నన్నుతలచి నిత్యమునను కోరువారలు
శ్రేష్ఠమూర్తులు "పార్థ!"అనుచు తెలిపె కృష్ణుడు
భక్తియోగము!

3 ఇంద్రియంబుల నిగ్రహించి, సమపు బుద్ధిని కల్గియుండి
సకల భూతపు హితముకోరుచు, మనసు వాక్కుల
నన్ను తలచు

4 నిత్య సత్యమైననన్ను నిఖిల లోకా ధారుడనుచు
పరబ్రహ్మగ భావనమ్ము చేయువారు నన్నుపొందు!

5 నాశమెరుగని బ్రహ్మగాంచుట తరముకాదు దేహికైన
దేహధారులు నన్నుపొందగ, పెక్కు శ్రమలు
పొందుచుంటిరి!

6 నన్నే తలచి, నన్నుకోరుచు, నా స్వరూపును మదినినిల్పి
నిఖిల కర్మలు నాకొసగి, ఏకాంతబుద్ధిని స్మరణచేయ!

7 జననమరణ రంధిబాపి, కాలగతిన తగులు కొనక
త్వరితగతిన కాతునయ్యా, నాదుభక్తుల నేను పార్థా!

8 నీదు మదినీ నాదురూపున, నీదుబుద్ధిని నన్ను చేర
నిశ్చలాత్మన నిల్పు పార్థ, నీవు నాలో నిండియుందువు

9 ఇంతదనుక నీదుచిత్తము నాదురూపున నిలుపకున్న
సాధనగ నమ్మి చేయి పార్థా, నన్ను చేర చూడుమయ్యా!

10 సాధనమ్ముల చేయ [illegible] నన్ను చూడ లేన్న
కర్మలోన్ని నాకొరగి నాకు సిద్ధిపొందెదవుర పార్థా!
11 అట్టి సాధన చేయలేకున్న, నా సాన్నిధ్యము కా యోగల
ఫలము కోరని కర్మచేయ, నన్ను చేరి చూతువిప్పుడు!
12 సాధనమ్ము కంటె జ్ఞానము, అంతకన్నా ధ్యానయోగము
దాని కన్నా ఫలము కోరని కర్మ ఎంతో శ్రేష్ఠమయ్యా!
13 ద్వేషమొందక సకలభూతాల, మైత్రికోరెడు మానసీయుడు
'నాది-నాదను" మమతవీడి, సుఖము దుఃఖము
ఒక్కటనుచు
14 ఓర్మికల్గిన సమతావాది, నిత్యతృప్తుడు యోగ
యుక్తుడు
నిగ్రహాత్ముడై నాదుభావన బుద్ధినిల్పు భక్తుడిష్టుడు!
15 తనను చేష్టల లోకమునకు, లోకకర్మలవలన తనకు
బాధ, భయము, క్రోధ ద్వేషము, లేనివాడే నాకు
ఇష్టుడు!
16 కోర్కె ఎరుగని పుణ్యమూర్తి, వ్యథలు తెలియని
బుద్ధిమంతుడు
కర్మఫలముల నెపుడు కోరని, భక్తుడెంతో నాకు ఇష్టుడు
17 శోకమోహము, హర్ష ద్వేషము, మంచిచెడుల కలిత
మంతయు
విడచి మాడు శ్రేష్ఠనర్య [illegible] సాధకు
డాకు ఇష్టుడు
18 [illegible] శత్రుమిత్రులు [illegible], ఎండనీడ వెరుగకుండా
[illegible] సుఖదుఃఖాల [illegible], మాన్యబుద్ధి కల్గియుండ

19 "నాది-నేనను" మమత వీడి వున్న జ్ఞానితో
తృప్తినొందు
నిశ్చలాత్ముడు ధీరవర్యుడు, నాకు భక్తుడు
మిగుల ఇష్టుడు
20 నన్ను కోరెడు వారు నాదు, ధర్మయుక్తమంతా ఎరిగి
అమృతమ్ము రీతి దీనిని, గ్రోలువారలు నాకు ఇష్టులు

o o o

ఇట్టి "భక్తియోగమంత కృష్ణదేవుడు పాండుసుతునకు
తెలుప దానిని తెలుపుచేసే—రామకృష్ణుడు కోరిభక్తి!

13 క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము

1 ప్రకృతీ పురుషుండంచు, క్షేత్రక్షేత్రజ్ఞయోగము
"జ్ఞాన-జ్ఞేయము" అనగనేమో, తెలియచేయుం నాకు
కృష్ణా!
౨ ఈ శరీరమే క్షేత్రమయ్యా! దీనిగ్రహించి క్షేత్రజ్ఞుండు
ఇదియే తెల్పిరి తత్వవేత్తలు, అట్టి దానిని వినుము
తెల్పెద!
సకలక్షేత్రమూర్తి నేననీ, క్షేత్రక్షేత్రజ్ఞాదియోగము
తెలియగోరుట శ్రేష్ఠమనెడు, నాదుమతము ను వినుము
పార్థా!

4 క్షేత్ర భావరూప గుణములు, క్షేత్రజ్ఞమూర్తి
భావమంత
తెలియచేసెద కొద్దిగాను, వినుము దానిని కుంతిపుత్రా!
5 క్షేత్రక్షేత్రజ్ఞాది వివరము వేదమందున ఋషులు తెల్ప
బ్రహ్మసూత్రము కూడ తెల్పె, సంశయమ్ము
నొందకుండా'
6 క్షేత్రమందున పంచభూతము, లహంకారము
బుద్ధి మనసు
ఇంద్రియంబులు పదియు పార్థా! విషయ వాసనలైదు
వున్నవి
7 ఇచ్ఛాద్వేషము సుఖము దుఃఖము, చేతనాదుల కూడి
ధైర్యము
క్షేత్రమందున నిలచియున్నవి, వినుము పార్థా!
వివరమంత!
8 హింసలేని ఓర్పుకల్గి సత్ప్రవర్తన గురువుసేవలు
చిత్తస్థైర్యము నిగ్రహమ్ము, కాంక్షలేని కోరికలతో
9 అహము వీడి, రక్తికోరక, దంభములను ఎపుడు పలుకక
జన్మమృత్యువు బాధలనుచు, ముసలితనము
వ్యాధులనుచు
10 భార్యాపిల్లలు, ఇల్లువాకిలి, "నాది-నేనను" మమత వీడి
కష్టమైనా ఇష్టమైనా, ఒకేరీతిగ సంచరించుచు
11 ఏకభావన, ఏకదృష్టిన అంతరాత్మను దీర్ఘదృష్టిన
నిశ్చలాత్మన నాదురూపున భక్తియుండుట జ్ఞానమగును

12 ఆత్మజ్ఞానమొందు బుద్ధిన, తత్వజ్ఞానమూర్తి యగుచు
జ్ఞానమొందని భిన్నరూపను, [illegible] జ్ఞనమనుచు
చెప్పబడును
13 ఏది తెలియ కల్గామోక్షము, ఏది ఆదిలేని బ్రహ్మమో
ఏది సత్తాచిత్తు కాదనో, అట్టి జ్ఞేయ [illegible] తెల్పెదప్పుడు
14 కాళ్ళు చేతులు, కళ్ళు తలలు, ముఖము చేతులు
కలిజగతిని
ఆవరించి వున్నదయ్యా! అట్టి జ్ఞేయము తెలియవయ్యా!
15 ఇంద్రియంబులు లేక వాటిని కాంతినంతయు
చేయువట్టిది
సంగమెరుగక, సర్వభారము, నొంది గుణములేక భోగిగ
16 సర్వభూతము లందు వుండి, "చరాచరం" బనుచు
తెలియు
సూక్ష్మమైన రూపమొంది, తెలియశక్యము కాని
విధమున
17 చేరువనక, చేతికందని విధమునుండి సృష్టియంతట
ఏకరూపున నిలచియుండి, భిన్న రూపుల మూర్తినొంది
18 భూతకోటి సర్వసృష్టిని తాను చేయుచు తెలియదగిన
రీతిజగతియందు వరలుచు, వివిధరూపుల తోపుచున్నది
19 తమసుకెల్ల పరముయగుచు, జ్ఞన, జ్ఞాన, గమ్య
మనుచు!
సర్వమానవహృదుల నిలచెడు, దివ్యశక్తే జ్ఞేయమయ్యా!
20 క్షేత్ర, జ్ఞాన, జ్ఞేయరూప [illegible] భక్త
సమ్యుడు

నాదుభావము తెలిసి యర్జున, నన్ను పొందుట
కర్హుడౌను!
21 ప్రకృతినెడు, పురుషునెడ ఆదిమూర్తుల తెలిసికొనుము
గుణవికారములన్ని పార్థా! ప్రకృతియందున పుట్టుచున్నవి
22 "కార్యకారణ కర్తృ" హేతువు ప్రకృతిగుచునిలువజగతిన
సుఖము దుఃఖము, అనుభవాదులు, పురుషుడౌట
తెలియుమయ్యా!
23 ప్రకృతియందున వున్న పురుషుడు, గుణములందున
సంగమొంది
మంచి, చెడ్డ జన్మలొందుచు, ప్రకృతొసగెడు
ఫలములొందు
24 అట్టి పురుషుడు తాను పరుడను రీతి దేహమునందు
నిలచి
తటస్థుండు, భర్త, భోక్త, ఈశ్వరుండు దైవమాయెను
25 ఆత్మ, ఆత్మేతరంబైన, ప్రకృతింతయు ఎఱుగునాతడు
సర్వకర్మలుచేసి కూడ, బంధమెరుగక బ్రతుకుచుండె!
26. ఆత్మయందున ఆత్మకొందరు, ఆత్మచేతనే చూచుచుండ
జ్ఞానయోగము చేతకొందరు కర్మయోగ మొంది
కొందరు
27 ధర్మనమ్మి చేయుచుండ, ఇదియు నెఱుగని వారు
కొందరు
శ్రవణమందున తృప్తిగొందుచు, మోక్షమే మొపొందు
చుంటిరి
28 "చరమొ, అచరమొ ? సర్వ వస్తువు లెట్టివైన

క్షేత్రక్షేత్రజ్ఞాది కలయిక, నొంది రూపము పొందు
చున్నది

29 క్షేత్రక్షేత్రమోహానమైన, తాను నాశన మొందకుండ
సర్వభూతముల యందు నిలచిన, శివు చూచెడు వాడు
ధన్యుడు!

30 సర్వవ్యాపక ఈశ్వరుణ్ణి, సర్వస్థలము లయందుచూచుచు
ఆత్మనెట్టి విధమునైన హింసచేయని వాడు శ్రేష్ఠుడు!

31 సర్వకర్మల కారణమ్ము ప్రకృతనుచు తెలుసు కొనుచు
ఆత్మకర్మకు కారణమ్ము కాదు యనుకొను వాడు
ధన్యుడు

32 ఆత్మయందు ఏకరూపును, భిన్నరూప భూతజాలము
పెక్కు రూపులు గాంచువాడు, బ్రహ్మస్థితిని పొందు
పార్థా!

33 ఆదియంతములేని బ్రహ్మ క్షేత్రమందున నిలచి
యున్నను
ఎట్టి కర్మకు కర్త కాడు సంగమందున తగులు కొనడు!

34 విస్తరించియున్న గగనము! ఎటుల దేనికి తగులు కొనదో
అటులే ఆత్మ దేహమందు, నిలచి ఏండియు బంధ
మెరుగదు!

35 సూర్యుడెటుల లోకమంతయు, కాంతివంతము
చేయునటుల
క్షేత్రమంతయు క్షేత్రజ్ఞుండు ప్రకాశింప చేయు చుండె!

36 జ్ఞాన నేత్రముచేత జీవి క్షేత్రక్షేత్రజ్ఞాది భేదము
భూత ప్రకృతి మోక్షమార్గము తెలియ ముక్తుండౌను
పార్థా!

○ ○ ○

అట్టి దివ్య క్షేత్ర క్షేత్రజ్ఞాది భాగయోగ తత్వము
పాండు సుతునకు తెలుప కృష్ణుడు అట్టి దానిని
రామకృష్ణుడు
తెనుగుచేసె తేటతెనుగున ధరను నల్వురు పాడుకొనగ
భుక్తిముక్తులు నొసగే గీత నిత్యస్మరణమిలను జరుగ

14 గుణత్రయ విభాగ యోగము

1 మునుల కందరి కుత్తమమ్మౌ విద్యలన్నిట శ్రేష్ఠమైన
పరమ విద్యను తెల్పుచుంటిని, పార్థా వినుము,
సావధానము!

2 ఇట్టి జ్ఞానము పొందినట్టి మనుజ వర్యులు నన్ను పొంది
సృష్టికాలమునందు పుట్టరు, ప్రళయమందున
దుఃఖ పడరు!

3 “మహద్ బ్రహ్మ”మందు నేను బీజరూప సృష్టిచేతును
అందు నుండీ సకల భూత సృష్టి జగతిన జరుగుచున్నది!

4 జగతి యందున జన్మమొందెడు సర్వ మూర్తుల
గతిని చూడ
ప్రకృతే మా తల్లి పార్థా! బీజ ప్రదుడౌ నేను తండ్రిని!

5 ప్రకృతివలన పుట్టుచున్న, సత్త్వ రాజస
తమో గుణములు
నిత్య ఆత్మను పట్టి పార్థా! దేహమందున నిల్పుచున్నవి
6 మూడుగుణముల శ్రేష్ఠమైన, స్వప్రకాశ మొందు
సత్త్వము!
జ్ఞాన సౌఖ్యము లందుకోర్కెన, నిల్పునాత్మను
దేహమందున!
7 విషయవాసన, విషయ వాంఛ, కుప్పతెప్పల
రజో గుణము
కర్మ సంగ మొంది ఆత్మను, దేహమందున కట్టివేసే!
8, మోహ రూపుకు మారురూపము, తమోగుణము
పట్టినాత్మను
మరుపు నిద్రల శక్తిచేగ దేహమందున కట్టివేసే!
9 సత్త్వగుణము సుఖములందు, రజోగుణము కర్మలందు
జ్ఞానశక్తిని తమో గుణము, నావరించి చేయునాశము!
10 సత్త్వ మితర గుణములందు సత్త్వమాదుల రజోగుణము
సత్త్వరజముల తమోగుణము గెలిచి తనదు శక్తి చాటు!
11 ఈ దేహద్వారము నందు పార్థా! ఇంద్రియాదుల
అంతరంగము
ఎప్పుడు జ్ఞాన వృద్ధిపొందో, అప్పుడే సత్త్వ గుణము కల్గు!
12 లోభవ్యాసక్తి కర్మలెన్నో, అశాంతి, ఆశలవెంబడించ
రజోగుణము కల్గినటుల, భవనమ్ము పొందు పార్థా!
13 మూఢ భావము మొండితనము, జ్ఞానలేశము లేక
పార్థా!

నశచునపుడే తమోగుణము, కల్గినటుల తెలియు
మయ్యా!

14 సత్వగుణమున ని దేహము, విడిపోయిన ఉత్తమంబౌ
జ్ఞానవాదుల పొందు పుణ్య లోకజాలములన్ని పొందు!

15 రజోగుణమువీడ దేహము, కర్మమూర్తుల ఇంట బుట్టు
తమోగుణుడు వీడ ప్రాణము, మూఢజీవుల యందుపుట్టు!

16 సత్వకర్మల నిర్మలత్వము, రాజసమ్మున తీవ్రదుఃఖము
తామసమ్మున పోయి జ్ఞానము, కల్గుగుణముల ఫలము
గనుము!

17 సత్వమందున జ్ఞానగుణము, రాజసమ్మున లోభగుణము
తమము వల్ల మోహమాదులు, కల్గుచున్నవి కుంతి
పుత్రా!

18 సత్వమూర్తులు ఊర్ధ్వలోకము, రాజసాదులు నడుమ
ప్రాంతము
తామసాదులు అధోలోకము, పొందుచుంటిరి పాండు
పుత్రా!

19 మూడు గుణములు సంసారమూల, మనుచు తలచెడు
ఆత్మజ్ఞాని
ఆత్మ తత్వము నరయునపుడే, మోక్షమొందుచుండే
పార్థా!

20 సత్వరాజస తమోగుణముల, జీవిదాటుచు బయలు
పడెగా
జనన మరణ రూప చక్రము వీడిముక్తిని పొందుచుండే

21 ప్రభో! కృష్ణా! మూడుగుణములదాటు పురుషుని, లక్షణంబు తెలియచేసి
వీటి నెటుల అతడు దాటో, అట్టి వివరణ తెల్పుదేవ!
22 మూడుగుణముల నధిగమించిన ఆత్మయోగి గుణములందు
సంగమొందడు, కాంక్షనొందడు, తననుపీడిన బాధపడడు!
23 మూడుశక్తులు ప్రజ్వరిల్ల, చలనమొందక వాటికెపుడు
తటస్థుండై తిరుగునయ్యా, ఆత్మయోగై వాటిమరచి
24 మంచిచెడ్డ సమము యనుచు తలచి తృప్తి చెందుయోగి
మట్టబెడ్డా కాంచనమ్ము ఒకేరీతిగ చూచునయ్యా!
25 గౌరవాకులు, శత్రుమిత్రులు, ఇష్టమయిష్టా సర్వకార్యము
ఒకేరీతిగ చూచువాడు, గుణాతీతుండనగ చెల్లు!
26 ఇతరవిషయ చింతలెఱుగక, భక్తితోడ భజనచేసెడు
అట్టి ఘనుడే గుణత్రయము, అధిగమించి బ్రహ్మనొందు!
27 నిత్య సత్య నిర్వికార, పరబ్రహ్మము, సర్వధర్మము
సుఖము కంతకు కర్త నేనే, ఆశ్రయుండను నేనేపార్థా!

ం ం ం

"గుణత్రయ విభాగయోగము" తెలుప కృష్ణుడు పాండుసుతునకు
తెలుగుచెసే రామకృష్ణుడు దానినెల్ల తేట తెలుగున

15 పురుషోత్తమ ప్రాప్తి యోగము

1 పైన మూలము క్రింద కొమ్మలు, నాల్గు వేదము లాకు లయిన
నాశమెరుగని "అశ్వత్థమ్ము" వేదవిదుడే తెలియగలడు!

2 వాటిశాఖలు గుణము లొంది, విషయ రూపచివురు కలిగి
పైకి క్రిందకు వ్యాప్తి చెంద వేరులేమో మనుజలోకము
నందువ్యాప్తి చెందియున్నవి

3 ఇట్టివృక్ష స్వస్వరూపము, మూలమసలే అర్థమవదు
పాతుకున్న దీర్ఘ వేళ్ళ, సంసారరూప వృక్షరాజము

4 నిష్కామ శస్త్రము దాల్చి దాన్ని, ఛేదనమ్ము చేయ, ఎదప
అనాదిరూప మరల జన్మ లభ్యమవని పదము యబ్బు!

5 మానమోహము వీడువారు, కామవర్జిత ఆత్మ యోగులు
ద్వంద్వ మెరుగని జ్ఞానమూర్తులు, నిత్యసత్య మోక్ష మొందు

6 జన్మమెరుగని మోక్షపదము, అగ్నిసూర్య చంద్రగతుల
మించివెళ్లెడు ఉత్తమంబౌ, నాదుస్థానము పదముపార్థా!

7 నిత్యమైన నాదు అంశ, జీవరూపము దాల్చి భువిన
ఇంద్రియంబులు నారుతోడ, మదిని వశ్యపరచుచున్నది

8 మధురవాసనలీను వాయువు ఎటుల జగతిని సోకి చనునో

అటువే శివుడు దేహమందలి ఇంద్రియంబుల కూడిచనును
9 జీవుడప్పుడు కనులు చెవులు ము నాలుకముసు
స్పర్శల
విషయవాసనలొంది సౌఖ్యము, ననుభవించుచుండే
నిలను
10 ఆత్మరూపుని వివిధచేష్టలు, కార్యకారణ కర్మలన్ని
తెలివితేటల చూడగొందరు, మూర్ఖులేమో కానబోరు
11 ఆత్మయోగాశక్తులైన బుద్ధిమంతులు ఆత్మనన్న
పరబ్రహ్మము చేరుసాధన, చేయు నోల్లరు ఎట్టి
వేళన !
12 జగతినెల్లను కాంతివంతము చేయు సూర్యా, చంద్ర,
అగ్నుల
తేజమంతయు నేనే పార్థా ! నాదు శక్తియే వారి
తేజము !
13 భూమియందున ఓజశ్శక్తిగ, చంద్రునందలి రసపు
రూపుగా
భూతజాతుల బ్రోచనేను, సస్యజాతుల కాచుచుంటిని
14 "జఠర" రూప అగ్ని నేనై దేహధారుల దేహమందున
ప్రాణా, పానము పార్థా నేనై, అన్నమంతయు
శక్తి చేయుద!
15, సర్వభూత హృదియే నేను, నేనే మఱపు జ్ఞాన,
జ్ఞేయము !
నేనే సకల వేదరూపుడ, వేద కర్మా, కర్త భర్తను!

16, "క్షరము—అక్షర"మనుచు జగతిని! రెండు విధములౌ
పురుషులుండె
భూత కోటులు క్షరముగాను, జీవుడక్షర మాచునిలచె
17 మూడు లోకము లావరించి నిత్యుడనుచు వెలుగునట్టి
ఈశ్వరుండే పురుష శ్రేష్ఠుడు, జగతి కాచెడు
పర బ్రహ్మము!
18 నేను "క్షరము-అక్షరమ్ముల" దాటినట్టి శ్రేష్ఠవర్యుడ
లోకమందున, వేదమందున "పురుష శ్రేష్ఠుడ" నైతినేను
19 జ్ఞాన వంతుడు నన్ను పార్థా! "పరంధాముడు"
యనుచు నెరిగి
సకల మెరిగి సర్వ భావన తోడ నన్ను భజనచేయు!
20 పరమ రహస్య యోగశాస్త్రము, తెలియ జేసితి
నీకు పార్థా!
ఎవరు దీనిని తెలుసుకొందురో, వారుధన్యులు
బుద్ధిమంతులు,

o o o

అట్టి "పురుషోత్తమ" ప్రాప్త యోగము పాండు
సుతునకు చెప్ప కృష్ణుడు
తేట తెన్గున రామకృష్ణుడు, వ్రాసె మిగుల భక్తితోడ

దైవాసుర సంపద్విభాగ యోగము

1 అభయ సత్త్వశుద్ధి జ్ఞానము, దానశీలము నిగ్రహమ్ము
యజ్ఞ వేద యాగతపము, సత్ప్రవర్తన, అహింసాదులు
2 కోప మెరుగక, లోభి కాక, విషయ వాసన లందుమున్గక
భూత దయయు, వినయశీలము, లజ్జ ఓర్పు ధృతియు
శుచియు,
3 ప్రతిభగల్గి స్వాతిశయము లేక వాదనలందు నిల్వక
ద్రోహబుద్ధి మాట ఎరుగని, వారే దివ్యులుభువినపార్థా
4 కపట గర్వము, స్వాతిశయము, అహంకారము
కోపతాపము
కఠిన చేష్టలు, జ్ఞాన లోభి అసుర రూపుల మారుపేరు
5 దైవసంపద ముక్తి నొసగ, అసుర సంపద కూల్చివేయు
దైవసంపద రూప పార్థా! దు ఖమింకను వీడుమయ్యా!
6 లోకమందున భూత జాతులు, "దైవ-అసుర"
మూర్తులనుచు
రెండు విధముల పుట్టుచున్నవి, అసురశక్తిని
వినుము నిపుడు!
7 అసుర సంపదగొంది మూర్ఖులు, కర్మజ్ఞాన
మార్గ మెరుగక
శుద్ధి బుద్ధి సత్యమన్నవి, మచ్చుకైనను కానబోరు
8 అసురమూర్తులు "సత్య, ధర్మము, దైవమన్నవి లేవు"
యనుచు

మనిషి-మగువ, కామకాంక్షలే, జగతియనుచు తృప్తి
పడెదరు

9 అల్పబుద్ధులు క్రూరకర్ములు, లోకహితము
తెలియకొల్లరు

నష్టరూపులు లోకనాశము కోసమివ్విధి పుట్టుచుండిరి

10 పాపరూపులు పాపాచారులు, కపటమూర్తులు, గర్వ
రూపులు

తనివితీరని కోర్కెలందున, మునిగితేలే భ్రష్టమూర్తులు

11 అనుభవించుట యోగమనుచు, అదియే జీవి
ధ్యేయమనుచు

ప్రళయమంత్య చింతచేత పొందు వ్యర్థుడు
అసుర పాపి

12 కామ క్రోధమూర్తి యగుచు దుష్టవాసనలెన్నొ కలిగి

కామభోగము ధనమే భువిన, స్థిరము యనుచు తలచు
చుందురు

13 ఇంత పొందితి, ఇంత వచ్చును, ఇట్టి లాభము నాకు
కలుగు

చింతతీర్చును ఇట్టి కామ్యము, ఇదియే భోగంబనుచు
తలచు

14 వీణ్ణి చంపితి, వాణ్ణి చంపెద, నేనే దేవుడ, భోగి, సిద్ధుడ

నాదుబలము చూడవయ్యా నన్ను మించిన సౌఖ్య
మెక్కడ?

15 ధనము కల్గితి, గొప్పవాడను! మంచి కులమున
బుట్టినాడను!

యజ్ఞయాగములన్ని చేసెద ధనము నొసగెద
చూడమనుచు
16 జ్ఞానమార్గము లేనివారై చిత్తభ్రమల చిక్కుబడుచు
మోహమూర్తిగ, కామరూపగ, నాశనమ్ము పొందు
చుంటిరి
17 తమదు గొప్పలు తామే చెప్పుచు, డబ్బు తెచ్చిన
గుడ్డికీర్తిన
మదము నొందీ నామమాత్రపు యజ్ఞయాగము జరుపు
చుందురు
18 అహంకార, దర్పబలము, గర్వకామ క్రోధమొందుచు
వారిలోన ఎదుటి వ్యక్తుల వున్న నన్ను కించపరతురు
19 క్రూరమూర్తుల పాపరూపుల, అధమపరులౌ అట్టినరుల
అసురయోనిన ఎపుడు నేను, జన్మమొంద చేతునయ్యా!
20 అసుర జన్మమొంది మూర్ఖులు, నన్ను కనుగొను
శక్తిలేక
జన్మజన్మల క్రింది, క్రిందకు మరీ క్రిందకు పోవుచుంటిరి
21 కామ క్రోధ లోభమనెడు, నరకద్వారులు, చూడు
మనుజ
ఆత్మనాశన మూలరూపుల, వీటినెపుడు విడువ వలయు
22 అజ్ఞానరూప వీటి నెవడు, వీడి జ్ఞానము ధనము పొందో
అట్టివాడే ఆత్మ తెలిసి, ముక్తి మోక్ష మార్గమొందును
23 నియతశాస్త్ర రీతి విడచి, కామ భోగసుఖములందున
నిలచి కాలము గడుపువాడు, సిద్ధి, ముక్తి మోక్ష
మొందడు!

24 మంచిచెడుల తెలియచేయు, కార్యకారణ రూపమనెడు
శాస్త్రధర్మము నీవు గాన, నియతకర్మను
చేయుమయ్యా!

○ ○ ○

అనుచు తెల్పె దైవాసుర-సంపదల” దివ్యయోగము
కృష్ణదేవుడు పాండుసుతునకు, అట్టి దానిని
రామకృష్ణుడు
తెలుగుచేసె సర్వజనులు, ధరణియందున స్మరణచేయ
వాసుదేవుని దివ్యలీలలు, విషయవాసన లన్ని విడచి

17 శ్రద్ధాత్రయ విభాగ యోగము

1 శాస్త్రవిధుల ననుసరింపక, శ్రద్ధతోడ పూజసల్పెడు
వారి పూజలు సత్వరాజసతామసాదుల నెట్టివయ్యా!
2 ప్రాణులన్నీ స్వీయశ్రద్ధ సత్వరాజసతామసంబను
మూడువిధముల శ్రద్ధనొందు, దాని నీవు
వినుము పార్థా!
3 సర్వప్రాణ అంతరంగము, తదనుగుణ్య శ్రద్ధనొందు
పురుషుడెట్టి భావనొందో, అట్టి భావన రూపమొందు!
4 సత్వమూర్తులు దేవతాదుల, రాజసాదులు
యక్షరాక్షస
తామసాదులు ప్రేత, భూతాల పూజలిలో సల్పుచుండెద

5 శాస్త్రవిహిత ఘోరతపము, దర్పదంభ అహంకారులు
కామరాగ బల గల్గి ప్రాణులలో చేయుచుండిరి
6 అట్టివారలు దేహములలి నన్ను కృంగదీయు చర్జునా
బుద్ధిలేని అసురచేష్టల, దుష్టరూపగ మసలుచుండిరి!
7 సర్వజనులకు మూడువిధములా హారమున్నది పార్థభువిని
అటులే యజ్ఞతపము దానము మూడు విధముల
జగతినున్నది
8 ఆయు, సత్వగుణము బలము, సుఖము సౌఖ్య
ఆరోగ్యమ్ము
వృద్ధిచేయు సారవంతహార మేమో సత్వమూర్తులు
9 చేదు పులుపు ఉప్పు వేడి ఎండిపోయిన, ఈ రజాతులు
దుఃఖశోకము కల్గుచేయు హారమొందురు రాజసాదులు
10 నిలువయుండి, రసములేక, పాసిపోయిన మిగిలిపోయిన
యజ్ఞశేషము కాని హారము, ప్రీతి తిందురు
తామసాదులు
11 శాస్త్రరూప విహితపూర్వక ఫలము కోరని యజ్ఞ
కర్మము
శ్రేష్ఠమనుచు చేయుగుణమే, సత్వమనుచు
తెలియుమయ్యా
12 గొప్ప కొరకై, ఫలము కోరుచు, చేయబూనెడు
యజ్ఞకర్మము
రాజసాదుల చర్యలనుచు, తెలియుమయ్యా నీవు పార్థా!
13 శాస్త్రవిధము, అన్నదానము, మంత్ర, దక్షిణ,
శ్రద్ధలేక

జరుపబడెడు యజ్ఞమన్నది, తామసాదుల చర్యలయ్యా!
14 దేవద్విజుల గురువు జ్ఞానుల శ్రద్ధతోడ పూజచేయుట
సత్ప్రవర్తన బ్రహ్మచర్యము, అహింసాదులే "దేహ"
తపము
15 పరుల మనసు నొవ్వకుండా, సత్యప్రియమౌ హితపు
మాటలు
వేదశాస్త్రము లన్ని చదివెడు తపమే "వాక్కుతపము"
యందురు
16 శుద్ధమనసు సౌమ్యభావ , మౌనమాత్మ నిగ్రహము
శాంతి రూప హృదియు పార్థా, "హృదయ" తపమగ
చెప్పుచుందురు
17 శ్రేష్ఠమైన శ్రద్ధతోని, ఫలము కోరని యోగయుక్త
నరుడుచేసెడు మూడుతపసులు, సత్వగుణపు చేష్టలయ్య
18 తనదు గొప్ప, గౌరవమ్ము, తనదు పూజ చేయగోరుచు
డాంబికమ్ముగ జరుపగోరుచు, చేయుతపమే రాజసమ్ము
19 మూర్ఖపట్టున తనకు కీడు, హానిపరులకు చేయునట్టి
దుష్టమైన తపసు యున్నదే, అదియే తామస మనగ
పార్థా!
20 పుణ్యసమయు, స్థల కాల ము, ఫలముకోరక పాత్రత
దానము
సలుపునట్టిదే శ్రేష్ఠమయ్యా! అదియే సాత్విక
మందురయ్యా!
21 ఫలముకోరి లబ్ధివేచి, కొంత లాభము కొంత చూచి
చేయుదానము రాజసంబు, మిథ్యమంబన అదియే పార్థా!

22 దుష్టచేష్టలు దుష్టనడతల, యోగ్యమవని వానికిచ్చేడు
దానమున్నదే భువిన పార్థా! తామసంబని
ఎరుగుమయ్యా!

23 బ్రహ్మయొక్క శక్తే పార్థా! ఓమ్, తత్, సత్తులనగా
"వేదబ్రాహ్మణ యజ్ఞకర్మలు" అంటినుండే పుట్టె
వ్యాక్యము

24 బ్రహ్మవేత్తలు శాస్త్రియుక్త యజ్ఞదాన తప ములందు
"ఓం" అనుచు నన్ను తలచే కార్యములలో
మొదలు పెట్టు

25 ముక్తిపరులు యజ్ఞతపము, దానమాదులు సల్పువేళ
ఫలముకోరక "తత్" యనుచు, కార్యమేమో
మొదలు పెట్టు

26 స్పృహృద్భావ, సాధురూప, కర్మచేసెడి పుణ్యమూర్తులు
"సత్తు" యనుచు నన్ను పలికి, కర్మలిలలో చేతురయ్యా!

27 తపసు యజ్ఞము దానమాదుల నిష్ఠపూర్వక చర్యలన్నీ
వాని కర్మలతోడ పార్థా "సత్" అనియే చెప్పబడును

28 శ్రద్ధలేక చేయు యజ్ఞము తపసు దానము
"అసత్" లనగ
మనుజజన్మను పొంది పార్థా! జీవి, జగతుల కేమిఫలము?

o o o

అనుచు కృష్ణుండర్జునునకు శ్రద్ధాత్రయ విభాగమంత
తెలుప దానిని తెనుగుచేసె, రామకృష్ణుండిలను భక్తి!

18 మోక్ష సన్యాస యోగము

1 "సన్యాసమ్మ" అనగ నేమో "త్యాగమనెడు" భావమేమో
తెలుప వేడితి నిన్ను కృష్ణా! తేట తెల్లముగాను నాకు!
2 జ్ఞాన మూర్తులు కామ్యకర్మల, విడచి పుచ్చుటే సన్యాసమ్మ
ఫలము నాసగే సర్వ కర్మల, విడచి పుచ్చుట త్యాగమగును!
3 తప్పుచేసిన రీతి కర్మలు, విడచిపుచ్చ మనగకొందరు
యజ్ఞ దాన తపపు కర్మలు, వీడగూడ దనుచుకొందరు!
4 పార్థా! నీవు కోరినట్టి త్యాగ విషయ మిపుడు చెప్పెద
త్యాగ మన్నది లోకమందున మూడు విధముల నున్న దయ్యా!
5 యజ్ఞ దాన తపములన్నీ, పావనమ్మ చేయుమనుజుల
కనుక నిట్టి కర్మలన్నీ, విడువకెన్నడు జేయవలెను!
6 మూడు కర్మల నెపుడు కూడా కాంక్షతోడ చేయకుండా
ధర్మ మనుచు కర్మచేయుట, శ్రేష్ఠమనును నాదుమతము!
7 చేయదగిన కర్మ వీడుట, తగదు పార్థా జ్ఞానమూర్తికి
అటులవిడచిన తామసంబై, మనిషి మనసేమార్చివేయు
8 దేహ నష్ట కష్ట భీతిన, దుఃఖ మొసగు ననుచు కర్మల
విడచిపుచ్చ రాజసంబై ఎట్టి త్యాగ ఫలముపొందడు!

9 మమత వీడ! ఫలము కోరక, నియత కర్మల
సల్పు మనుజుడు
సత్వ గుణపు మూర్తియౌచు తనదు ధర్మము
జరుపు భువిన!

10 సత్వగుణుడు, సంశయమ్ము లేని ప్రాజ్ఞుడు కర్మతలచి
దుఃఖమైనను బాధపడక, సుఖము నొసగే కర్మసలుపడు

11 దేహి ఎప్పుడు సర్వకర్మల భువిన వీడుట సాధ్యపడదు
ఫలము విడచీ కర్మసల్పెడు వ్యక్తి 'త్యాగి"గ
చెప్పబడును

12 ఫలము వీడక కర్మచేయు దేహి మరణము నొంది పిదప
అనిష్ట ఇష్టా, ఇష్టా నిష్టమను మూడు విధముల
స్రుక్కుచుందురు

13 కర్మ తెలిపే సాంఖ్యమందున, సిద్ధి నొసగెడు సర్వకర్మల
కారణంబు లైదు వున్నవి, అవియు నీవు వినుము పార్థా

14 సకల కర్మల సిద్ధికొరకు "కర్త, దేహ, మింద్రియంబులు
భిన్న క్రియలు, దైవ"మనుచు కారణంబు లైదువున్నవి

15 మనసు వాక్కు దేహ ప్రీతిగ, మనిషి సల్పెడుకర్మలన్నీ
అన్యాయ, న్యాయ రూపమైనను, పైన చెప్పిన
కారణమ్ములే!

16 విషయ మిట్టులనుండ పార్థా! ఆత్మ వీటికి కర్తయనుచు
తలచువాడు జ్ఞాన శూన్యుడు, వృథాయోచన
సలుపు వాడు!

17 అహంకార సంగమాదుల, వీడివేమ ప్రవర్తించునో
అతడు జీవ జాతి మొత్తము సంహరించియు
పాప మొందడు!
18 జ్ఞాన, జ్ఞేయము, విషయ చింతన, కర్మరూపకారణంబులు
కర్మ కర్త, కరణమన్నవి,కర్మాధారా మూడుగుణములు!
19 గుణము తెలిపేసాంఖ్యమందున, గుణ ముభేదమువబట్టిపార్థా
జ్ఞాన, కర్మ కర్తలన్నవి, మూడువిధంగ ల నున్నవయ్యా
20 భిన్న భూతా జాతులందు, నిన్నభావ ము నాశమెరుగని
ఏక రూప ఈశ్వరుణ్ణి చూచు వాడే సత్వమూర్తి!
21 సకల భూత జాతులందు, భిన్నరూపా! వేరుభావ ము
కల్గియున్నవనుచు విడిగా, చూచు జ్ఞానము రాజసమ్మె!
22 హేతుయుక్తము, ఈశ్వరార్థము, గాని అల్ప
విషయమందున
సర్వమున్నది యనుచు తలచు జ్ఞానమిలలో తామసమ్మె
23 రాగద్వేషము లొంద కుండా, ఫలము కోరక మమతలేక
నియత కాలము నందు సలుపు, కర్మఇలలో సాత్వికమ్మె
24 కామ్య రూపుడు, అహంకారుడు, ఎక్కు శ్రమలతో
గొప్ప కోసం
సలుపు కర్మము రాజసంబని, భువిని చెప్పగ
చెల్లు నయ్యా!
25 కర్మ సలుపగ వచ్చు కష్టము, హింస నష్టము
లెరుగకుండా
మూర్ఖపట్టున జ్ఞాన హీనుగం, సల్పుకర్మము తామసమ్మె!

26 ఫలాపేక్ష రహితుడౌచు, ధైర్యమొంది ఫలాఫలముల
చలన మొందక కర్మ చేసెడు మనుజు డిలలో సాత్వికుండు
27 భార్యాబిడ్డల యందు ప్రేమతో, కర్మఫలము లన్ని కోరుచు
శుచియు బుద్ధియు లేక పరుల, ధనము కోరెడు వాడు లుబ్ధుడు
హింస సలుప వెరువ కీయుని, గుణము తోడ శోకసంతస
వివిధ భావన, బాధలన్ని, తెల్పు భ్రష్టుడు రాజసుండు
28 జడుడు మోసకారి వంచక, పామరుండౌ శోకమూర్తి
కాలయాపన సల్పువాడిల, తామసుండని పల్కు పెద్దలు
29 గుణముబట్టే బుద్ధి, ధైర్యము మూడు విధముల నున్న దయ్యా
తెలియజేసెద నటివిషయము వినుము పార్థా శ్రద్ధగాను
30 భయాభయము కార్యాకార్యము బంధమోక్ష ప్రవృత్త్యాదులు
తెలిసికొనెడు బుద్ధి పార్థా! సాత్వికంబై పరగుచుండు
31 ధర్మాధర్మము, కార్యాకార్యము, యథార్థరూపుకు భిన్న రీతి
సంగ్రహించెడు బుద్ధి పార్థా! రాజసంబని తెలియుమయ్యా
32 జ్ఞానశూన్యుడు ధర్మమంచయు అధర్మమును చుపల్కు భువిని
సకల చర్యల చిత్రగతిన, తెల్పు బుద్ధి తామసంబు!

33 మనోచింతలు, ప్రాణచేష్టలు, ఇంద్రియాదుల సకల
చర్యల
ఎట్టి ధృతిన జరుపబడునో, అదియే సాత్విక బుద్ధి పార్థా!
34 ఎట్టి ధృతిన ఫలము కోరుచు నియత ధర్మకామ్య అర్థా
కర్మలన్ని కామ్యబుద్ధిన, జరుపు ధృతియే రాజసంబు!
35 ఎట్టి ధృతిన దుష్టబుద్ధితో స్వప్న భయము
శోకముదమ ల
వీడకుండా అనుసరించో, అట్టి ధృతియే తామసమ్ము
36 ఎట్టసిద్ధిన సాధనమ్ము చేయ దుఃఖము తొలగి సంతస
దివ్యభావనకల్గినట్టి సుఖము మూడు విధములున్నది
37 తొలుత విషము రీతి భ్రాంతిన, పిదప సుధగతలచు
సుఖము
సాధుబుద్ధిన చూడ పార్థా! సాత్వికమ్మని చెప్పబడును
38 ఇంద్రియాదులు నొసగు శక్తి తొలుత సుధగా
ముంచు భ్రాంతిన
పిదప కాలకూట విషమై, కాల్చునదియే రాజసమ్ము
39 మొదట, పిదప ఆత్మనెంతో, మోహనమ్ము కలుగచేసి
నీరసమ్ము నిద్రతోడ, ప్రమాదమ్ము నొసగు తమస్సు!
40 భువినగాని, స్వర్గలోకి, దేవతాదుల యందు కాని
మూడుగుణములు వీడినట్టి సత్వమెక్కడ కానరాదు
41 బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులు, వారి గుణముల బట్టి
పార్థా

వారి నియతి కర్మలిలలో, సల్పుచుండిది శ్రద్ధ మీఱ!

42 శమదమాదులు శుచియు తపము ఓర్మి సత్ప్రవర్తనమ్ము
జ్ఞానము, విజ్ఞానమాదులు, బ్రాహ్మణంబుల నియత కర్మలు

43 శౌర్య తేజము ధీరదక్షత, ధైర్యమొప్పగపోరు సల్పుట
దాన, సత్పరి పాలనమ్ము, క్షాత్రవర్యుల నియత కర్మ!

44 వ్యవసాయము పశులపాలన, వర్తకమ్ము, వైశ్య ధర్మము
సేవచేయుట శూద్రధర్మము, నియతకర్మము లివియే పార్థా!

45 తనదు సహజ నియత కర్మము, నరుడు చేయుచు సిద్ధి పొందెడు
విధము తెల్పెద వినుము పార్థా! యనుచు కృష్ణుడు చెప్పసాగె!

46 సకల భూతకారణంబై, సర్వజగతిన నిలచి యున్న
ఈశ్వరుణ్ణి కర్మచేత, పూజ సలుప సిద్ధి నొందు!

47 గొప్పదైనను ఇతర ధర్మము, తనదు ధర్మము హీనమైనను
శ్రేష్ఠమనుచు తనదు ధర్మము, సలుపు నరుడు పాప మొందడు!

48 నిప్పునెటుల పొగన యుండునో, అటులే కర్మన దోషముండును
ఐన నరుడు దోషమెంచక, సహజకర్మను చేయవలయును

49 సంగమొందని నిర్మలాత్ముడు, ఆశలేక కర్మత్యాగము
పలుపుచుండెడు నరుకు పార్థా! నిష్కామకర్మ
ఫలము నొందు

50 యోగనిష్ఠుడు బ్రహ్మమొందెడు, ఉత్తమంబౌ జ్ఞాననిష్ఠా
సాధనమ్ము సుంత తెలిపెద, వినుము నీవు ఇంద్రపుత్రా!

51 సత్వబుద్ధిన, సత్వధృతిన, నిగ్రహంబును స్వీకరించి
శబ్దవిషయా రాగద్వేషము విడచిపుచ్చెడు వాడు
ధన్యుడు

52 నిర్జనమ్మౌ స్థలము నందు, మనసు వాక్కుల
నిగ్రహించి
మితాహారము, సతత ధ్యానము, సల్పు నరుడు
శ్రేష్ఠుడయ్యా!

53 అహంకారము బలము దర్పము వీడమమతా కామ
క్రోధము
శాంతిపొందియు బ్రహ్మనొందెడు, నరుడు తానై నిల్చి
పార్థా

54, బ్రహ్మభూతుడు ఆత్మయందు, బ్రహనొందీ ఆశవీడి
శోకరాగము లేవిలేని, సమతమూర్తై నన్నుచేరు

55 భక్తిచేతనే నరుడునన్ను నాదుస్థితిని తెలుసుకొనుచు
నాదుపథము చేరునయ్యా! నేను యతడు ఒకటేవినుమా

56 సకలకర్మలు చేయు నరుడు నన్ను శరణము పొందపార్థా
నాశమెరుగని నిత్యమైన, మోక్షపదమును పొందు
చుండెను

67 సంకల్పమందున సకల కర్మలు నాకు నొసగినాడు ధ్యాసన
స్థిరపుచిత్తము నొందిది సర్వదా నన్ను చే బుద్ధి కొందుము

58 కనుక పార్థా నీదు చిత్తము నాదుపాదముల నిల్పియుంచుము
సకల అడ్డులు తొలగునీకు, వాటి దించ నాశమౌదువు!

59 వ్యర్థహంకరింపుమాని, యుద్ధమిం చేయకున్న
వ్యర్థమయ్యె నీదు జన్మ, నీదు ధర్మమే చేయుయుద్ధం

60, అజ్ఞానమందున నియతకర్మ, చేయనిచ్చగించ లేని
కర్మ ధర్మము పరవశమ్మున నిన్ను నిన్ను యుద్ధభూమిన

61 యంత్రరూపౌ సర్వప్రాణుల హృదుల నిలచ ఈశ్వరుండు
తనదు మాయన కాలచక్రము, త్రిప్పు చుండుట నీవు ఎఱుగుము

62 సకల భావము బుద్ధికొంది, హృదయముంగలి ఈశ్వరుణ్ణి
ఆశ్రయించ శాశ్వతమాత్మ, శ్రేష్ఠస్థానము కలుగు నీకు

3 జ్ఞానమందున శ్రేష్ఠమైన, పరమరహస్య మనెడు దానిని
చెప్పియుంటిని పార్థ! నీకు, చిత్తవచ్చినరీతి నడువుము

4 నాకు మిగుల ఇష్టజనము, హితకార్యము కోరి నేను
శ్రేష్ఠమూర్తుల నైత మెరుగని, దివ్యజ్ఞానము తెల్పుచుంటిని

65 ʻదుమనమున నన్ను నిల్పి, నాదు సేవలు భక్తుడనగ,
కుంతిపుత్రా నలుప నీవు, నన్ను పొందుట
సత్యమయ్యా!
66 సర్వధర్మము వీడి నీవు, నన్నె శరణము పొందుమయ్యా
సకల పాపము తొలగచేసి, మోక్షమొసగెద
శోకమూనుము
67 నేను నీకు చెప్పినట్టి ఇట్టి గీతను తపశ్శీలురు
తపశ్శాలురు, భక్తవర్యులు, కాని వారికి
చెప్పకూడదు!
68 ఇట్టి శ్రేష్ఠ గీతనెవరు, నాదుభక్తులు వినగ తెల్పునో
అట్టి భక్తుడు తప్పకుండా, నన్ను చేరని పార్థా!
వినుము!!
69 భక్తవర్యుల కిట్టిగీత, తెలియచేసెడు నరునికన్న
ప్రియుడు ఎక్కడలేడు పార్థా! వుండబోడు
ముందు కూడ!!
70 "ధర్మసాధన" మనెడు మనదు, వాదనమ్మిల
చదువువాడు
జ్ఞానయజ్ఞము చేసినటుల, నాదు సేవను చేయుచుండె!
71 అసూయ వీడి శ్రద్ధతోడ నిట్టిగీతను వినెడు నరుడు
విడి పాపము, పుణ్యలోకము పొందునయ్యా పార్థా!
వినుము!!
72 పార్థా! నీవు నిర్మలాత్మన, గీత పూర్తిగ వింటివా!
అజ్ఞానరూప మోహనమ్ము భ్రాంతియంతయు వీడెనా?

73 దేవ, దేవా! కృష్ణమూర్తీ! నీకృపన నాదు మోహము
చిత్తభ్రాంతులు వీడెనయ్యా, నీదు ఆజ్ఞను
దాల్తునయ్యా!
74 కౌరవేశ్వర! శ్రేష్ఠతరము, గుహ్యతమమౌ గీతనంతా
పరమయోగ్య "పాండుపుత్రుని" పేర నేను వింటి
ననుచు
75 వ్యాసుడొసగిన దివ్యశక్తిన శ్రేష్ఠమైన "గీతాభగవతి"
పూర్ణయోగశాస్త్రమంతా, జగద్గురువై కృష్ణమూర్తి
తెల్పుచుండగ వింటిననుచు, సంజయుండు చక్రవర్తికి
తెలిపె గీతా సర్వమంతా, వీనులారా విందుచేయ!
76 కౌరవేశ్వర, "కృష్ణపార్థుల" మధ్య జరిగిన దివ్యవాదము
తలచుకొనిన పులకరించి, ఎంతో సంతస మొందుచుంటి!
77 మహారాజా! దివ్యమగు-నా-విశ్వరూపుడు హరిని తలువ
సంభ్రమమ్ము కలుగుచుండె, వింతసంతసమొందుచుంటిని
78 యోగమూర్త్యౌ కృష్ణదేవుడు, ధనుర్ధారా పాండుసుతుడు
ఎచట యుండురో అచట లక్ష్మి, సర్వ ధర్మము
విజయముండు!

o o o

అనుచు మోక్ష సన్యసంబను దివ్యయోగము దేవదేవుడు
పాండు సుతునకు తెలుపు దానిని, రామకృష్ణుడు
తెనుగు చేసె!

o o

ధరనఘనమౌ వోరుగంటి వంశజుండ రామకృష్ణుడ
సువర్చలాంబా ప్రసాదరాయ జేష్ఠపుత్రుడ హనుమభక్తుడ
షర్డిసాయి శిష్యవరుడ శ్రీకరమ్మౌ భక్తివరల
ఈశ్వరాజ్ఞగి తెనుగుచేసతి, ఇలనుభక్తులు పాడుకొనగ

“గీతా భగవతి”

— సంపూర్ణము —